TGTEL/25/A4111

# మంచితనం

దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY

manchithanamjournalist.online

శనివారం, ఆగస్టు 15 2026, సంపుటి : 03 సంచిక : 28 - పేజీలు - 8 వెల : 5 రూ/..




# నేను కూడా సైబర్ నేరాల బాధితుడినే

## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్,:** తాను కూడా సైబర్ నేరాల బాధితుడినేనని హీరో అక్కినేని నాగార్జున అన్నారు. ఈ సందర్భంగా తన లైఫ్?లో జరిగిన సంఘటన గురించి వివరించారు. ఐదేళ్ల క్రితం బ్యాంక్? అధికారిని అంటూ ఓ వ్యక్తి ఫోన్ చేసి, ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో తనను మోసం చేసేందుకు ప్రయత్నిం చాడని నాగార్జున వివరించారు. తన కుటుంబంలో కొందరిని మాయ మాటలతో 6-7 గంటల పాటు డిజిటల్ అరెస్టు చేశాడని వివరించారు. విదేశాలకు నార్కోటిక్ సబ్‌స్టాన్స్ పార్సిల్ పంపారంటూ సైబర్ నేరగాళ్లు కాల్స్ చేశారంటూ ఆయన గుర్తుచేశారు. 15 రోజులకు ఓసారి పాస్‌వర్డ్ మారుస్తా : సైబర్ క్రైమ్ అరికట్టడంలో తెలంగాణ సైబర్ పోలీసులు దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నారని నాగార్జున కొనియాడారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండటం, వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగార్జున పిలుపునిచ్చారు. 1977లో నేను ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడే కంప్యూటర్లు అందుబాటులోకి వచ్చాయి. మాల్?వేర్, హ్యాకింగ్?పై ప్రొఫెసర్లు హెచ్చరించేవారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సైబర్ క్రైమ్ సమస్య కొనసాగుతూనే ఉంది. నేను కూడా సైబర్ ఫ్రాడ్?కు బాధితుడిగా ఉన్నాను. ఐదేళ్ల క్రితం బ్యాంకు అధికారినంటూ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ఇన్వెస్ట్?మెంట్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నించాడు. మా కుటుంబంలో కొందరిని మాయమాటలు చెప్పి 6-7 గంటలపాటు డిజిటల్ అరెస్టు చేశారు. వారానికి ఓసారి మొబైల్ పాస్వర్డ్?, నెలకు ఓసారి వైఫై పాస్?వర్డ్ మారుస్తుంటా. వారానికి ఒకసారి మొబైల్ పాస్‌వర్డ్, నెలకు ఒకసారి వైఫై పాస్‌వర్డ్ మారుస్తామని వివరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ పోలిస్ కమాండ్ కంట్రోల్ లో సురక్ష కా తిరంగా సైబర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ మోసాల పట్ల తాను ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటానన్నారు. పాస్‌వర్డ్‌ను తరచూ మారుస్తుంటానని, ఫోన్‌లో ఫొటోలు తీసుకోనని తెలిపారు. ప్రజల్లో సైబర్ నేరాల అవగాహన కల్పించడం, నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసుల విశేష కృషి చేస్తున్నారని నాగ్ అభినందనలు తెలిపారు. పైరసీ నియంత్రణలో తెలంగాణ పోలీసులు నంబర్?వన్?గా నిలిచారని నాగార్జున ప్రశంసించారు. తెలంగాణ పోలీసుల చర్యల వల్లే తెలుగు పరిశ్రమతో పాటు మొత్తం భారతీయ సినీ పరిశ్రమకు మేలు జరిగిందన్నారు.

## ఇక 'స్మార్ట్'గా రేషన్



**హైదరాబాద్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మా రు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్ధిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యం లో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డు లను అందించడానికి శ్రీకారం చుట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, గులాబీ రంగు కార్డులు ఉండేవి.

## ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం ప్రారంభం.

## 100% సబ్సిడీతో ఉచితంగా పంపిణీ!




**హైదరాబాద్ :** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, సొంత కాళ్లపై నిలబడేలా చేయడమే లక్ష్యంగా తెలం గాణ ప్రభుత్వం ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టింది. కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని ప్రభుత్వం అధికారి కంగా ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో (పూర్తిగా ఉచితంగా) ఆటోమే టిక్ కుట్టు మిషన్లను అందజేయనున్నారు. సచివాల యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ స్కీమ్‌ను ప్రారంభించి, దర ఖాస్తు ప్రక్రియ, మార్గదర్శకాలను వెల్లడించారు. నియోజకవర్గా నికి వెయ్యి మిషన్లు -- 1.19 లక్షల మందికి లబ్ధి!ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ప్రతి నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు..మొత్తం మిషన్ల సంఖ్య: రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో, ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల ఆటోమే టిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయను న్నారు. మిషన్ విలువ: ఒక్కో ఆటోమేటిక్ కుట్టు మిషన్ విలువ దాదాపు రూ. 12,000 వరకు ఉంటుంది. లబ్ధిదారులపై నయాపైసా భారం పడకుండా ప్రభుత్వం పూర్తిగా ఉచితంగానే అం దిస్తుంది. మహిళలకు ఈ కుట్టు మిషన్ల నిర్వహ ణపై ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నారు.

# అగ్నిమాపక శాఖలోకి రూ.40 కోట్లతో అధునాతన వాహనాలు


## - ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్ర అగ్నిమాపకశాఖలోకి మరికొన్ని ఆధునిక వాహనాలు రానున్నాయి. తాజాగా రూ.40 కోట్లతో 58 ఆధునిక ఫైర్ ఫైటింగ్ వాహనాల ను ముఖ్యమంత్రి చంద్రబా బు జెండా ఊపి ప్రా రంభించారు. 25 అధునాతన ఫైర్‌ఫైటింగ్ వాహనాలు, 20 వాటర్ బౌజర్లు, 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్‌ఫైటింగ్ వాహనాలను లాంఛ్ చేశారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితు లను ఎదుర్కొనేలా 25 అధునాతన ఫైర్ ఫైటిం గ్ వాహనాలను అగ్నిమాపక శాఖ సమకూ ర్చుకుంది. భారీ అగ్నిప్రమాదాల్లో మంటలను అదుపు చేయడానికి అవసరమయ్యే నిరంతర నీటి సరఫరాకు 20 వాటర్ బౌజర్లు కొనుగోలు చేసింది. ఇరుకైన, రద్దీ ప్రాంతాల్లో వేగంగా చేరుకునేలా 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్‌ఫైటింగ్ వాహనాలు పని చేస్తాయి. తొలి దశలో ఇప్పటికే రూ.33 కోట్లతో 65 ఫైర్‌ఫైటింగ్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వాహనాల ప్రత్యేకతలను అధికారులు సీఎంకు వివరించారు. కార్యక్రమలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకట రమణ, అధికారులు పాల్గొన్నారు. తొలి దశలో 65 ఫైర్?ఫైటింగ్ వాహనాలు: అగ్నిమాపక శాఖకు సేవలం దించేందుకు అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన శక్తిమంతమైన వాహనాలను ప్రభుత్వం తీసుకువస్తోంది. ఇందులో భాగంగా ఏప్రిల్?లో ఇప్పటికే తొలిదశలో రూ.33.25 కోట్లతో 65 ఫైర్? ఫైటింగ్ వాహనాలను సీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. తాజా కొనుగోళ్లతో అగ్నిమాపకశాఖ సామర్థ్యం మరింత బలోపేతం కానుంది. ఈ ఆధునిక వాహనాల ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా తగ్గించేందుకు వీలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

# యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం

- హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో జ్యోతిబా ఫులే, సావిత్రీబాయి ఫులే దంపతుల విగ్రహావిష్కరణ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన చేశామన్న సీఎం



**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు సాగునీటి ప్రాజెక్టులు, రహదారులకు శాఖా పరమైన అనుమతులు పర్యావరణ అనుమతులు ఇతర అంశా లపై చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో కేంద్ర మంత్రు లను కలుస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. ముంపు ఎక్కువగా ఉండదు : 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి గతంలోనే మహారాష్ట్ర అంగీకరించిన సీఎం కేంద్రమంత్రికి విషయాన్ని గుర్తుచేశారు. 150 మీటర్ల ఎత్తుతో డ్యాం నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని ఒకవేళ 150 మీటర్లకు ఎత్తు పెంచినా ముంపు ప్రాంతం కేవలం 1000 హెక్టార్ల లోపే ఉంటుందని సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా ప్రాణహిత నది నీటిని గ్రావిటీతో సాగు, తాగుకు అందించే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ అనుమతులు ఇవ్వండి : అంతకు ముందు గౌరవెల్లి, సీతారామ ఎత్తిపో తలు, డిండి, పాలమూరు-రంగారెడ్డి తదితర ప్రా జెక్టులకు పర్యావరణ అనుమతులపై కేంద్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి భూపే ందర్ యాదవ్‌ను కలిసి చర్చించారు. త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. ఈ చర్చల్లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పలువురు ఎంపీలు, సెక్రటరీ శ్రీధర్ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేతల వద్దకు : అనంతరం సీఎం రేవంత్ ఏఐసీసీ అగ్రనేతలను కలిసే అవకాశాలున్నట్లు తెలిసింది. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా ఫులే విధానాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అన్నివర్గాలు ఒకేచోట చదువు, జీవించడం వల్ల కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారు. చదువుతో తలరాత మారి సమాజంలో గుర్తింపు లభిస్తుందని వివరించారు.

## ఎర్రకోట వేదికగా సరికొత్త చరిత్ర.. 150 ఏళ్ల

# 'వందేమాతరం' వేడుకలు.




**న్యూ ఢిల్లీ :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలకు దేశ రాజధాని ఢిల్లీలోని చారి త్రాత్మక ఎర్రకోట సర్వాంగ సుందరంగా ముస్తా బైంది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరిం చుకుని కేంద్ర హోంశాఖ దేశ రక్షణలో, ప్రజాసేవలో అసమాన ధైర్యసాహసాలు కనబరిచిన 1,057 మంది భద్రతా సిబ్బందికి శౌర్య మరియు విశిష్ట సేవా పతకాలను అధికారికంగా ప్రకటించింది. పోలీస్, అగ్నిమా పక, హోంగార్డ్స్, సివిల్ డిఫెన్స్ మరియు జైళ్ల శాఖసిబ్బంది ఈ గౌరవప్రదమైన పురస్కారా లకు ఎంపికయ్యారు. శౌర్య పతకాలు ఽ సేవా పురస్కారాల వివరాలుపాణాలను సైతం లెక్కచే యకుండా కర్తవ్య నిర్వహణలో అసాధారణ తెగువ చూపిన వీర జవాన్లకు కేంద్రం పట్టం కట్టింది..గ్యాలెంట్రీ పతకాలు (301 మంది):

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు

# కేబినెట్ నిర్ణయం



**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ రైజింగ్2.0 సమ్మిట్, స్మార్ట్ రేషన్? రేషన్‌కార్డుల పంపిణీ, సన్నవడ్లకు సబ్సిడీ సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహ ణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబ ర్ 7,8,9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించను న్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్? బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి అధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. గత ఏడాది తెలంగాణ రైజింగ్ -2047 విజన్ ఆవిష్కరించినట్లే ఈసారి ఇన్వెస్ట్ థీమ్‌తో తెలంగాణ సదస్సు నిర్వహణను మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఫ్యూచర్? సిటీ ప్లాన్?ను ఆవిష్కరించింది. ప్రధానంగా మన రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమ లు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకా శాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సద స్సు జరుగుతుందని మంత్రులు వివరించారు.

## హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై

# 'తిరంగా యాత్ర'.



**హైదరాబాద్:** స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ హైదరాబాద్ నగరం త్రివర్ణ శోభతో ముస్తాబైం ది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు జాతీయ స్థాయిలో విజయవంతంగా కొనసాగు తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో భాగంగా, ఆగస్టు 14 శుక్రవారం మధ్యాహ్నం 3 గంట లకు ట్యాంక్‌బండ్‌పై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో భారీ 'తిరంగా యాత్ర' జరగనుంది. భారతదేశం 80వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న ఈ తరు ణంలో, జాతీయ గీతం వందేమాతరం 150వ వార్షికోత్సవం కూడా కలసిరావడంతో ఈ ఏడాది యాత్రకు మరింత ప్రత్యేకత సం తరిం చుకుంది. యాత్ర సాగే మార్గం -- ప్రము ఖుల భాగస్వామ్యం.. ఈ భారీ తిరంగా ర్యాలీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం (తెలుగు తల్లి ఫ్లైఓవర్ సమీపం) నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్‌పై ఉన్న స్వామి వివేకానంద విగ్ర హం వరకు అత్యంత వైభవంగా సాగనుంది.

# సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్
## కార్యక్రమం హాజరైన హీరో నాగార్జున



**హైదరాబాద్:** సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిదిగా ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సైబర్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌ను చేపట్టింది.తెలంగాణ వ్యాప్తంగా క్లబ్ విద్యార్థుల ప్రతినిధులు హాజరయ్యారు. రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించింది. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అధికారులు తెలిపారు. బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరసత్వంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నినాదంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# మేడారంలో తుది దశకు అభివృద్ధి పనులు



**తాడ్వాయి(ములుగు):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని వనదేవతల సన్నిధి మేడారం కొత్త శోభను సంతరించుకోబోతోంది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతు న్న అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా ఈ క్షేత్రాన్ని, పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 16న మేడారంలో పర్యటిం చనున్నారు. వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు. అదేవిధంగా తుది దశకు చేరుకున్న నిర్మాణాలు పరిశీలించనున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మేడారంలో మంత్రి సీతక్క గురువారం పర్యటించారు. కలెక్టర్ హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్స ల్ టొప్పోతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం వనదేవతల ప్రాంగణం వద్ద విలేకరులతో మాట్లాడారు. గిరిజనుల ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా రూ.294 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. గిరిజన సంస్కృతీ సం ప్రదాయాలు,స్త్రఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా రాబోయే తరాలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. క్షేత్ర పవిత్రత దెబ్బతినకుండా భకుల సౌకర్యమే పరమావధిగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగం గా పూర్తి చేసిందన్నారు. అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మేడారాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మేడారంలో భవిష్యత్తులో చేపట్టాల్సిన విస్తరణ, అభివృద్ధి పనులపై సీఎం సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇవ్వనున్నారని తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.వనదేవతలను సీఎం దర్శించుకున్న అనం తరం తల్లుల సన్నిధి నుంచి అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు సీహెచ్.మహేందర్‌జీ, సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచ ందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కల్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు డీఎస్పీ రవీందర్, దేవస్థానం ఈవో వీరస్వా మి, స్థానిక సీఐ దయాకర్, ఎస్సై కమలాకర్, కాంట్రాక్టర్లు, పలు శాఖల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న సన్నబియ్యం ధరలు




**(మహబుబాబాద్):** సన్నబియ్యం ధరలు పెరుగుతున్నాయి. వినియోగదారులకు రైస్ రేట్లు షాక్ ఇస్తున్నాయి. ఆర్ఎన్ఆర్, హెచ్ ఎంటీ సాధారణ సన్నరకాలతో పాటు అతి సన్నరకాలైన జైశ్రీరాం బియ్యం ధరలు అనూ హ్యంగా పెరుగుతున్నాయి. ఈ రెండు నెలల వ్యవధిలో క్వింటాకు రూ.800 చొప్పున పెరగడం గమనార్హం.రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ, అవి కొత్తబియ్యం కావడంతో అన్నం సరిగ్గా కావడంలేదని, కొంతమంది ఈ బియ్యాన్ని నిల్వ పెట్టుకొని అవి పాతపడేంతవరకు ప్రైవేటు షాపుల్లో బియ్యం కొనుగోలు చేస్తున్నారు. అలాంటి వారితో పాటు మహబూబాబాద్ జిల్లాలో రేషన్‌కార్డులు లేని సుమారు లక్ష మంది వరకు ఈ బియ్యాన్ని బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే పట్టణ ప్రాంతాల్లో అధికంగా, గ్రామీణ ప్రాంతాల్లో కొద్దిమంది అతిసన్న రకాలైన జైశ్రీరాం బియ్యం వినియోగిస్తున్నారు. వీరు కూడా రేషన్‌షాపుల్లో కాకుండా ప్రైవేటు షాపుల్లో బియ్యం కొనుగోలు చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం సాధారణ సన్నరకాలైన ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ బియ్యం క్వింటాకు హోల్‌సేల్‌లో రూ.4,700 నుంచి రూ.4,800 వరకు ఉం డగా, తాజాగా ఈ రకం బియ్యం క్వింటాకు రూ.5,200 నుంచి రూ.5,500 వరకు పెరిగింది. అలాగే అతిసన్న రకాలైన జైశ్రీరాం బియ్యం గత రెండు నెలల క్రితం క్వింటాకు రూ.5,600 నుంచి రూ.5,800 ఉండగా, తాజాగా రూ.6100 నుంచి రూ.6200 లకు పెరిగింది. ఈ ధరలు కేవలం హోల్‌సేల్ మార్కెట్‌లోనివి రిటైల్ మార్కెట్లలో ఈ రేటుకు అదనంగా రూ.300 నుంచి రూ.500 కలుపుకొని ఉంటాయి.

**వడ్ల ధరల పెరుగుదలతో..**

వ్యవసాయ మార్కెట్లలో ధాన్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం రేట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కేసముద్రం కేంద్రంగా కొనసాగుతున్న సన్నబియ్యం వ్యాపారం ఈ ధరల పెరుగుదలతో బిజినెస్ మందగించింది. గత రెండునెలలుగా మార్కెట్లో ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ రకాల ధాన్యం క్వింటాకు రూ.2300 నుంచి రూ.2400 వరకే ఉండగా, తాజాగా రూ.2800 నుంచి రూ.3300 వరకు ధరలు నమోదవుతున్నాయి. అలాగే రెండు నెలల క్రితం జైశ్రీరాం రకం ధాన్యం క్వింటాకు రూ.2500 నుంచి రూ.2800 ఉండగా, తాజాగా క్వింటాకు రూ.3400 నుంచి రూ.4100 వరకు ధరలు ఉండడంతో పాటు తాజాగా గురువారం గరిష్ఠ ధర రూ.4,355 వరకు వెళ్లడం రికార్డులు నెలకొల్పోతోంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక వరిసాగుపై విపరీతమైన ప్రభావం ఉండడంతో రాబోయే రోజుల్లో ధాన్యం సరఫరా ఉండబోదనే అంచనాలతో వడ్ల ధరలు మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి అనుగుణంగానే బియ్యం ధరలు అమాంతం పెరుగుతున్నాయి.జిల్లాలో 2011 లెక్కల ప్రకారం 7,74,549 మంది జనాభా ఉండగా, దశాబ్ద కాలంలో జనాభా వార్షిక వృద్ధిరేటు 8.7శాతం ఉంది. ఈ ప్రకారం ప్రస్తుత జిల్లా జనాభా 9 లక్షల వరకు ఉంటుందని అంచనా! జిల్లాలో ఈ ఆగస్టు నెలలో 2,79,029 రేషన కార్డులుండగా, ఇందులో అంత్యోదయ ఆహార భద్రత కార్డు లు 16,793 ఉండగా వీటిలో 46,194 మంది లబ్ధిదారు లు, ఆహార భద్రత కార్డు (ఎఫ్ఎస్సీ)లు 2,62,234 ఉండగా, ఇందులోని 7,78,0 79 మంది, అంత్యోదయ అన్నయోజ న(ఏఏపీ) కార్డులు రెండు ఉండగా, ఐదుగురు సభ్యులు వెరసి 8,24, 278 మంది సభ్యులు ఉన్నారు.జిల్లా జనాభాలో సుమారు 75వేల మందికి రేషన్‌కార్డు అర్హత లేనివారు ఉన్నారు. వీరితో పాటు అతిసన్న బియ్యం జైశ్రీరాం రకా న్ని వినియోగించే వారితో కలుపుకొని సుమా రు లక్ష మంది ప్రైవేటులో బియ్యం కొనుగోలుదారులు ఉంటారని అంచనా. కేసముద్రం కేంద్రంగా ఇక్కడి మి ల్లుల్లో ఉత్పత్తి అయిన సన్నబియ్యం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు ఎగుమతి అయ్యేది. సీజన్‌ల వారీగా ఏడాదికి సరిపోను బియ్యం ఇక్కడ కొనుగోలు చేసుకొని ఇళ్లలో నిల్వలు పెట్టుకునేవారు. దూర ప్రాంతాల్లోని వారు కేసముద్రంలోని మిల్లుల నుంచి బియ్యం కొనుగోలు చేసి తీసుకువెళుతుంటారు.ప్రస్తుతం పెరిగిన బియ్యం ధరలతో అమ్మకాల జోరు తగ్గింది. 500 క్వింటాళ్లు విక్రయించే ఓ వ్యాపారి రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ పథకం తర్వా త 10 క్వింటాళ్లు కూడా విక్రయించలేదని చిరువ్యాపారులు చెబుతున్నారు. సన్నరకాలైన ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ రకాల అమ్మకాలు పడిపోగా, ప్ర స్తుతం 'జైశ్రీరాం 'లాంటి అతిసన్నరకాల బియ్యం పట్టణ ప్రాంతాలకు ఎగుమతులు అవుతున్నాయి. ఏదేమైనా ఎల్‌నినో ఎఫెక్ట్‌తో ప్రత్యక్షంగా వ్యవసాయంపై పరోక్షంగా బియ్యం వినియోగదారులపై ప్రభావంవాస్తవం.

# ఇక స్మార్ట్‌గా రేషన్



**రాజన్నసిరిసిల్ల:** ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారుతోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్ధిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగు లతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందిం చడానికి శ్రీకారం చుట్టింది. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో ఇప్పటికే ముద్రణ పూర్తి చేసుకున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు.స్వాతంత్ర్య దినోత్సవం రోజున లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్న వారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాలజీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్ట్ కార్డులు లబ్ధిదారులను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి లబ్ధిదా రులకు చేంనున్నాయి.

**జిల్లాలో 5.77 లక్షల లబ్ధిదారులు**

జిల్లాలో 1.96 లక్షల కార్డులు ఉండగా, 5.77లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో ఆహార భద్రత కార్డులు 182444 ఉండగా, 5419144 మంది లబ్ధి దారులు ఉన్నారు. అంత్యోదయ అన్నయోజన కార్డులు 13827 ఉండగా, 35428 మంది లబ్ధిదారులు ఉన్నారు. అన్నపూర్ణయోజన కార్డులు 199 ఉండగా 205 మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలో రేషన్‌కార్డుల్లో బోయిన పల్లిలో 13326 కార్డులు, చందుర్తిలో 12253 కార్డులు, గంభీరావుపేటలో 15927 కార్డులు, ఇల్లంతకుంటలో 17367కార్డులు, కోనరావుపేటలో 15713కార్డులు, ముస్తాబాదులో 16 661కార్డులు, రుద్రంగిలో 5529 కార్డులు, సిరిసిల్లలో 30526 కార్డులు, తంగళ్ళపల్లిలో 16128 కార్డులు,వీర్నపల్లిలో 4814 కార్డులు, వేముల వాడలో 22171 కార్డులు, వేములవాడ రూరల్ 8471 కార్డులు, ఎల్లారెడ్డిపేటలో 17584 కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో లబ్ధిదారుల్లో బోయినపల్లిలో 37711 మంది లబ్ధిదారులు, చందుర్తిలో 35413 మంది లబ్ధిదా రులు, గంభీరావుపేటలో 49380 మంది లబ్ధిదారులు, ఇల్లంతకుంటలో 49257 మంది లబ్ధిదారులు, కోనరావుపేటలో 46236 మంది లబ్ధిదారులు, ముస్తాబాద్ లో 49257 మంది లబ్ధిదారులు, రుద్రంగిలో 17551 మంది లబ్ధిదారులు, సిరిసిల్లలో 9161 మంది లబ్ధిదా రులు, తంగళ్ళపల్లిలో 46445మంది లబ్ధిదారులు, వీర్నపల్లిలో 15119మంది లబ్ధిదారులు, వేములవాడలో 66475 మంది లబ్ధిదారులు, వేములవాడ రూరల్‌లో 24272 మంది లబ్ధిదారులు, ఎల్లారెడ్డిపేటలో 51267 మంది లబ్ధిదారులు ఉన్నారు

**లబ్ధిదారులకు ఎక్కడైనా సరుకులు..**

ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్ధిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనై నా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది.జిల్లాలో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనక వైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

# సూపర్ ఫాస్ట్ రైళ్లు ప్యాసింజర్ ప్రయాణం




**హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నడుస్తున్న కొన్ని సూపర్‌ఫాస్ట్ రైళ్లు నత్తనడకన నడుస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. గుంటూరు నుంచి నగరానికి వచ్చే పల్నాడు ఎక్స్‌ప్రెస్ రోజూ గంటకు పైగా ఆలస్యం అవుతుండగా, విశాఖపట్నం నుంచి నగరానికి వచ్చే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ముప్పావు గంట ఆలస్యంగా నడుస్తోందని చెబుతున్నారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు సకాలంలో గమ్యానికి చేరుకోలేకపోతున్నారని, వారి విలువైన సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆలస్యం**

గుంటూరు నుంచి బుధవారం ఉదయం 5.45 గంటలకు బయల్దేరిన పల్నాడు ఎక్స్ ప్రెస్ బేగంపేట్‌కు 10.30 గంటలకు చేరుకో వాల్సి ఉండగా, గంటకు పైగా ఆలస్యంతో 11.40 గంటలకు వచ్చింది. అలాగే, విశాఖ పట్నం నుంచి వచ్చే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బేగంపేట్‌కు సాయంత్రం 6.30 గంటలకు రావాల్సి ఉండగా, 50 నిమిషాల ఆలస్యంగా రాత్రి 7.20 గంటలకు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల మధ్య నడిచే అతి ముఖ్యమైన పల్నాడు, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రతిరోజు ఆలస్యంగా నడుస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికుల సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.గుంటూరు నుంచి బీబీనగర్ వరకు సింగిల్‌లైన్ కావడం, డబ్లింగ్ పనులు జరుగుతుండడం సూపర్‌ఫాస్ట్ రైళ్ల ఆలస్యానికి కారణాలుగా రైల్వే సిబ్బంది చెబుతున్నారు. సికింద్రాబాద్- వందేభారత్ ఎక్స్‌ప్రెస్?కు ఐదు స్టేషన్ల ముందే క్లియరెన్స్ ఇవ్వాల్సి రావడంతో తరచుగా సూపర్‌ఫాస్ట్ రైళ్లను నిలిపివేస్తున్నట్లు ప్రయాణికుల సంఘాలు అంటున్నాయి.

రైళ్ల నిర్వహణపై పర్యవేక్షణను మరిం తగా పెంచాలని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులకు ఆయా సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలు తగ్గించడం
## సిగ్గుచేటు మాజీ ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి :** మున్సిపల్ కార్మికుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 1181 జీఓను రద్దు చేసి, పాత జీతాల ప్రకారమే తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భం గా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.మున్సిపల్ కార్మికులకు ప్రతి ఏట జీతాలు పెంచాల్సింది పోయి, తగ్గించడం సిగ్గుచేటన్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున జనాలు నిద్రలేవకముందే పట్టణంలోనీ రోడ్లన్నీ పరిశుభ్రం చేసి, పట్టణాన్ని సర్వాంగ సుంద రంగా తయారు చేసే మున్సిపల్ కార్మికుల పొట్టకొట్టొద్దని హెచ్చరించారు. కార్మికుల జీవితాలతో ఆడుకున్న ప్రభుత్వాలు బాగుపడ్డ చరిత్ర లేదన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగార్థులకు తీపికబురు వయోపరిమితి మరో రెండేళ్లకు పెంపు




పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇటీవలే ఏడు వేల పోస్టుల భర్తీకి నోటీఫికేషన్ ఇచ్చిన సర్కార్.. యూనిఫామ్‌డ్ సర్వీసెస్ (పోలీస్) ఉద్యోగ నియామకాలకు గరిష్ట వయోపరిమితి మరో రెండేళ్లకు పెంచింది. ఇప్పటివరకున్న ఐదేళ్లకు.. ఈ రెండేళ్లు కలవడంతో మొత్తంగా గరిష్ట వయోపరిమితి పెంపు ఏడేళ్లకు చేరింది. ఈ సడలింపు ప్రస్తుతం రిక్రూట్‌మెంట్లకు వర్తింస్తుందని ప్రభుత్వం పేర్కొంది. యూనిఫామ్‌డ్ సర్వీసెస్ (పోలీస్) ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (స్రాఫీ), ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసే పోస్టులకు గరిష్ట వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే 2026 మే 18వ తేదీన జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ యూనిఫామ్‌డ్ సర్వీసెస్ పోస్టులకు నిర్దేశిత గరిష్ట వయోపరిమితికి అదనంగా ఐదేళ్ల వయో సడలింపు కల్పించారు. తాజాగా ఉత్వర్వులు, ద్వారా ఆ ఐదేళ్ల సడలింపునకు అదనంగా మరో రెండేళ్లను పెంచారు. దీంతో నిర్దేశిత గరిష్ట వయోపరిమితిపై మొత్తం ఏడు సంవత్సరాల వరకు అదనపు వయో సడలింపు లభించనుంది. ఆగస్టు 14, శుక్రవారం నుంచి ఈ గరిష్ట పెంపు అమలులో ఉండనుంది.నిరుద్యోగ యువత నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. మరింత మంది నిరుద్యోగ యువత డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పాల్గొనేందుకు అర్హత పొందేలా ఈ వయోపరిమితి పెంపు అవకాశం కల్పించనుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించాలని ప్రభు త్వం ఆదేశించింది.

# అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని వ్యతిరేకించాలి మాజీ మంత్రి అంబటి



**అమరావతి:** ఏపీలో అమరావతి రాజధాని పేరిట జరుగుతున్న దోపిడీని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వైసీపీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబు రాష్ట్ర ప్రజానికానికి పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరులో మీడియాతో మాట్లాడారు. అమరావతి నిర్మాణ పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా అప్పులు సైతం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతి అద్భుత నగరమంటూ ప్రచారం చేసుకుంటూ బిజినెస్ చేసుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు అవలంభిస్తున్న విధానాల వల్ల అమరావతి ఎప్పటికీ పూర్తి కాదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అమరావతిలో రోడ్ల నిర్మాణంలో కిలోమీటర్ రోడ్డుకు రూ. 180 కోట్లు ఖర్చు చేయడం దారుణమని అన్నారు. అమరావతిలో జరుగుతున్న వ్యయాలపై ప్రజలు, మేధావులు ఆలోచించి కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. అప్పులు తీసుకువచ్చి వాటిలోనూ కమీషన్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టీటీడీకి డాక్టర్ కోడెల కుటుంబం రూ॥20 లక్షల విరాళం



**తిరుమల :** పేదలకు వైద్య సేవలు అందిస్తున్న టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి మాజీ స్పీకర్ డా. కోడెల కుటుంబం రూ. 20 లక్షల విరాళం అందించారు. కోడెల శివప్రసాద్ ఆశయాలకు అనుగుణంగా ఆయన మనవళ్లు కోడెల గౌతం రూ. 10 లక్షలు, కోడెల జేయాదిత్య రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళానికి సంబంధించిన డీడీలను శుక్రవారం తిరుమలలోని టీటీడీ ఈవో కార్యాలయంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు డా. కోడెల శివరాం కృష్ణ అందించారు. పేదలకు వైద్య సహాయం అందించేందుకు టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు విరాళం అందించిన కోడెల కుటుంబాన్ని ఈవో అభినందించారు. భక్తులు, దాతలు టీటీడీ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మరింతగా సహకరించాలని ఆయన కోరారు.

## నకిలీ వెబ్‌సైట్లు వాట్సాప్ సందేశాల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలి టీటీడీ



**తిరుపతి :** తిరుమలశ్రీవారి దర్శనం, సేవలు, వసతి బుకింగ్‌ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, వాట్సాప్ ఖాతాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి తదితర బుకింగ్‌లు ఇప్పిస్తామంటూ నమ్మించి భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందాయని వెల్లడించింది. భక్తులు అధికారిక టీటీడీ వెబ్‌సైట్ , అధికారిక యాప్ ద్వారా మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించింది. టీటీడీ పేరు, లోగో, చిత్రాలు, ట్రేడ్‌మార్క్‌లను ఉపయోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ఐటీ, విజిలెన్స్, సైబర్ క్రైమ్ పోలీస్ తదితర విభాగాల సమన్వయం చేసుకుని ప్రత్యేక నిఘా ఉంచినట్లు స్పష్టం చేసింది. గత రెండేళ్లలో 259 ఫేక్ వెబ్ సైట్లను గుర్తించి తొలగించడంతో పాటు ఆ వెబ్‌సైట్‌లకు సంబంధించిన పలువురు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని తెలియజేసింది.

## ఏపీ సంపర్క్ కాంత్రి ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం



**అమరావతి :** తిరుపతి నుంచి నిజాముద్దీన్ వెళుతున్న ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో భారీ ప్రమాదం తప్పింది. రైలు నా1 బోగీ కింది భాగంలో (బ్రేక్ షూ వద్ద) అకస్మాత్తుగా దట్టమైన పొగలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చైన్‌లాగి వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారమిచ్చారు. దీంతో వెంటనే రైలు నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు. అనంతరం రైలు యథావిధిగా గమ్య స్థానాలకు వెళ్లింది. తృటిలో పెను ప్రమా దం తప్పడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు.

## పాదగయ క్షేత్రానికి పవన్ సతీమణి ఆలయంలో ప్రత్యేక పూజలు




**కాకినాడ జిల్లా:** పిఠాపురం నియోజకవర్గంలోని పలు ఆలయాలను ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా సందర్శించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారాన్ని పురస్కరించుకుని పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ సతీమణికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆపై శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానాన్నీ లెజినోవా సందర్శించారు.
అలాగే కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీవేశ్వర స్వామి, అమ్మవార్లనూ అన్నా లెజినోవా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న పవన్ సతీమణికి రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అన్నా లెజినోవా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ఇటీవల పవన్ కల్యాణ్‌కు ముంబైలోని ఆస్పత్రిలో భుజానికి సంబంధించిన శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీలోని పలు ఆలయాలను పవన్ సతీమణి సందర్శించి మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం తిరుమల శ్రీవారిని కూడా అన్నా లెజినోవా దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం గుండా కాలినడక తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్న విషయం తెలిసిందే.

## పెరుగుతున్న తుంగభద్ర నీటిమట్టం



**బొమ్మనహాళ్(అనంతపురం):** తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వ 87.45 టీఎంసీల కు చేరింది. జలాశయం నీటిమట్టం 1,628.20 అడుగులకు చేరింది. గత 24 గంటల్లో సగటున 26,834 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం 23,290 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. జలాశయం నుంచి వివిధ కాలువలకు 2,226 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

**త్రివర్ణ శోభితం..!**

కంప్లి(బెంగళూరు): తుంగభద్ర జలాశయం నూతన క్రస్ట్ గేట్లు మూడు రంగులతో ఆకటుకున్నాయి.

స్వాతంత్ర్య దినోత్సవం రెండు రోజులు ఉండగానే జలాశయం బోర్డు అధికా రులు క్రస్ట్‌గేట్లు రంగులు విద్యుత్ కాంతులతో పర్యాటకులను ఆకట్టుకునేలా మార్చారు. ఈ ఏడాది జలాశయంలోకి ప్రస్తుతం భారీగా నీరు చేరుతున్నాయి. 15వ తేదీన జలాశయాన్ని తిలకించడానికి పర్యాటకులు భారీగా తరలిరానుండటంతో ఈపాటికే జలాశయం వచ్చేవారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని బోర్డడ అధికారులు తెలిపారు.

# అక్టోబర్ నాటికి 70 లక్షల టన్నుల చెత్త తొలగింపు పూర్తి నారాయణ



**రాజమండ్రి:** ఏపీలో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త వస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. రాజమండ్రి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత చెత్త ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసిందని మండిపడ్డారు. చెత్త పన్ను వేసినా లక్షల టన్నుల చెత్త వదిలేసి వెళ్లిపోయిందన్నారు. మున్సిపాలిటీల్లో మిగిలిన మొత్తం 70 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2014-19 లో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని.. గత ముఖ్యమంత్రికి అవగాహన లేక వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లను రద్దు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, పెద్దాపురంలో ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. పెద్దాపురంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పూర్తి కాగానే రాజమహేంద్రవరంలో వచ్చే చెత్తను అక్కడికి తరలిస్తామన్నారు. ఈలోగా వ్యర్థాల నిర్వహణ కోసం 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఈ ప్లాంట్‌లు పూర్తి చేసి ఘన వ్యర్థాల నిర్వహణ చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సీఎం చెప్పారని, విలీన గ్రామాల అంశంపై కోర్టు తీర్పు రాగానే ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## శ్రావణ మాసం మొదటి శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో భక్తుల సందడి

**విజయవాడ:** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాస సందడి మొదలైంది. శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఇంద్రకీలాద్రికి భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయంలో ఆగస్టు 21వ తేదీన వరలక్ష్మీ వ్రతం జరుగనుంది. వరలక్ష్మీ వ్రతం నాడు వరలక్ష్మీదేవిగా దుర్మమ్మ దర్శనమివ్వనున్నారు. అలాగే ఈనెల 27, 28, 29 తేదీలలో పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 4వ తేదీన సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరుగనున్నాయి. శ్రావణమాసంలో ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక కుంకుమ పూజలను అర్చకులు నిర్వహించనున్నారు. మరోవైపు, విజయవాడలో వరుణయాగం ఘనంగా ప్రారంభమైంది. వేదపండితులు.. కృష్ణా నదిలోకి దిగి ప్రత్యేక జపాలు చేశారు. లోకకల్యాణార్థం, సమృద్ధి గా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రిపై త్రయాహ్నిక వరుణ యాగాలు, వరుణ జపాలను నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ ఉత్తర్వులు మేరకు వరుణ యాగాన్ని చేపట్టారు. ఈ నెల 14 నుంచి 16 వరకు ప్రత్యేక వైదిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. దుర్గాఘాట్, పాత యాగశాలలో 3 రోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలు జరుగనున్నాయి.

# జగన్ అసెంబ్లీకి రాని మొద్దు విద్యార్థి ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ మానసిక పరిస్థితి బాగోలేదన్నారు. జగన్ ఒక తప్పిన విద్యార్థి కాబట్టే.. అసెంబ్లీకి రావడం లేదని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వస్తే ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలు అన్నిటినీ ప్రశ్నిస్తారన్న భయంతో ముఖం చాటేశారని అన్నారు. జగన్ అసెంబ్లీకి రాని ఒక మొద్దు విద్యార్థి అంటూ దుయ్యబట్టారు. ఈరోజు డీఎస్సీపై విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జెన్ జీ ఉద్యమాల పేరిట 50, 60 సంవత్సరాల వయసుగల వారితో తాము ఉద్యమాలు చేయడం లేదంటూ సెటైర్ విసిరారు. ఈనెల 16న(ఆదివారం) విజయవాడ నడిబొట్టులో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహి స్తున్నారని ఎంపీ చెప్పారు. ఈ ర్యాలీలు చూసైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవుపలికారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలను డైవర్ట్ చేయడానికి డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ.. వైసీపీ విషయాన్ని పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. జెన్ జీ అంతా నారా లోకేశ్, పవన్ కల్యాణ్ వెనకే ఉన్నారని తెలిపారు. జగన్ చేసే ర్యాలీలు చూపిస్తే పార్లమెంట్ వేదికగా ఉన్న వారంతా ఈ వయసు వాళ్లంతా జెన్ జీ లా అని నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఎన్ని చెప్పినా అసెంబ్లీ వేదికగా ఏపీపీఎస్సీలో జరిగిన ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు.

## అసెంబ్లీ వర్షాకాల సమావేశాల భద్రతపై కో-ఆర్డినేషన్ సమావేశం




**అమరావతి:** ఈనెల17వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై కో-ఆర్డినేషన్ సమావేశమైంది. ఈరోజు(శుక్రవారం) అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై ఐపీఎస్ అధికారులు, అసెంబ్లీ ఉన్నతాధికారులతో చర్చించారు. వర్షాకాల సమావేశాల సందర్భంగా అసెంబ్లీ పరిసరాల్లో భద్రత, బందోబస్తు, సమన్వయంపై కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశానికి డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామకృష్ణంరాజు, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ ఎన్. మధుసూదన్ రెడ్డి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ హాజరయ్యారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

# కమెడియన్ సమయ్ రైనాకు భారీ ఊరట

## దివ్యాంగులపై జోక్స్ కేసు కొట్టివేసిన సుప్రీంకోర్ట్

**న్యూఢిల్లీ:** దివ్యాంగులపై జోక్స్ వేసిన కేసులో కమెడి యన్, యూట్యూబర్ సమయ్ రైనాకు భారీ ఊరట లభించింది. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. సమయ్ రైనాతో పాటు మరో నలుగురు నిందితులపై ఎలాంటి క్రిమినల్ చర్యలు తీసుకోకూడదని ఆదేశిస్తూ, కేసును మూసి వేసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టి స్ జోయ్‌మాల్యా బాగ్చి, వి మోహన ఆధ్వ ర్యంలోని బెంచ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో సమయ్ రైనాతోపాటు విపుల్ గోయల్, బాల్‌రాజ్ పరంజిత్ సింగ్ ఘాయ్, సోనాలి తక్కార్ అలియాస్ సోనాలి ఆదిత్యా దేశాయ్, నిశాంత్ జగదీష్ తన్వార్ అనే కమెడియన్లకు కూడా కేసు నుంచి విముక్తి లభించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలివి. నవంబర్ 14న సమయ్‌తోపాటు పలువురు కమెడియన్స్ ఇండియాస్ గాట్ టాలెంట్ అనే షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులపై కొన్ని అనుచిత



మైన జోక్స్ వేశారు. అలాగే, స్పైనల్ మస్క్యులర్ డిస్ట్రోఫీ (ఎస్ఎంఏ) అనే వ్యాధితో బాధప డుతున్నవారిపై కూడా కొన్ని జోక్స్ వేశారు. దీంతో దివ్యాంగులను కించపరిచేలా జోక్స్ వేసి, వారి మనోభావాలు దెబ్బతీశారంటూ కమెడియన్స్‌పై కేసు నమోదైంది. క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ (ఎన్‌జీవో) వారు సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేశారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దివ్యాంగుల హక్కులు, గౌరవానికి భంగం కలిగించేలా సమయ్, మిగతా కమెడియన్లు ప్రవర్తించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై గతంలో విచారణ జరిపిన కోర్టు కమెడియన్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో వారి కి శిక్ష విధించకుండా కొన్ని సూచనలు చేసిం ది. ప్రత్యేక ఈవెంట్లు ఏర్పాటు చేసి, షోస్ చేసి, వచ్చిన నిధుల్ని దివ్యాంగుల కోసం కేటాయించాల్సిందిగా సూచించింది. ఇదే సమయంలో అలాంటి సమస్యల్తో బాధపడు తున్న వారిని తమ షోకు ఆహ్వానించాలని కమెడియన్లకు సూచించింది. అలాగే, ఒక్కొక్కరూ కోర్టు ఖర్చుల కింద రూ. 3 లక్షలు చెల్లించాలని అప్పట్లో ఆదేశించింది. అయితే, ఇప్పుడు వారి విషయంలో కోర్టు నిర్ణయం మార్చుకుంది. వీరిపై కేసువేసిన స్వచ్ఛంద సంస్థ తాజాగా కోర్టుకు వెల్లడించిన వివరాలే ఇందుకు కారణం. స్వచ్ఛంద సంస్తతో కలిసి షోస్ నిర్వహించేందుకు, నిధులు సేకరించే ందుకు కమెడియన్స్ అంగీకరించారని సంస్థ కోర్టుకు తెలిపింది. అలాగే, ఎస్ఎంఏ సమస్య పై ప్రజల్లో అవగాహన కల్పిచేందుకు, ఈ సమస్యతో బాధపడుతున్న వారిని షోకు ఆహ్వానించేందుకు వారు అంగీకరించినట్లు వివరించింది. దీంతో ఈ వివరణపై సుప్రీం కోర్టు సంతృప్తి వ్యక్తం చేసింది. యువతకు సరైన దారిలో వెళ్లేందుకు అవకాశాలివ్వాలని, సమయ్ రైనా సహా మిగతా కమెడియన్లు సరైన దిశలో పని చేయడం మొదలుపెడితే ఫలితాలు కూడా అదే కోవలో వస్తాయని కోర్టు వ్యాఖ్యానించింది. స్వచ్ఛంద సంస్థతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అంగీకరించడంపై సంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని ఆదేశించింది. వారిపై నమోదైన కేసును కొట్టివేసింది. వారికి గతంలో టీవీ షో ద్వారా వచ్చిన నిధుల్ని దివ్యాంగుల సంక్షేమం కోసం కూడా కేటాయించాలని కోర్టు సూచి ంచింది.

### ఇండియాలో పర్యటించనున్న ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్

## వచ్చే నెలలో బ్రిక్స్ సదస్సుకు హాజరు

**ఇరాన్:** ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ ఇండియాలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ లో ఇండియాలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు పెజెష్కియన్ హాజరవుతారు. ఈ ఏడాది జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ఇండియా ఆతి థ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ప్రారంభంలో బ్రెజిల్ నుంచి ఇండియా ఆతిథ్య హోదా అందుకుంది. తాజా సదస్సుకు సంబ ంధించి.. ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వేళ పెజెష్కియన్ ఇండియాలో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించు కుంది. ఇండియాకు ఇజ్రాయెల్ అత్యంత మిత్ర దేశం. అలాగే, ఇరాన్‌తోనూ సన్నిహిత సంబంధాలున్నాయి. ఇజ్రాయెల్‌తో యుద్ధం లో భారత్ వ్యవహరించిన వైఖరిపై ఇరాన్ సంతృప్తితో ఉంది. అటు, ఇరాన్‌తో, ఇటు ఇజ్రాయెల్‌తో భారత్ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేలా చేయడంలో ఇండియా కీలక పాత్ర పోషించగలదు అని ఇటీవల ఇరాన్ వ్యాఖ్యానించింది. అయితే, ఉద్రిక్తత ఇంకా కొనసాగుతున్న పరిస్థితుల్లో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ ఇండియాలో పర్యటించనుం డటం కీలక పరిణామంగా చెప్పుకోవాలి. న్యూఢిల్లీలో భారత్ ఆధ్వర్యంలో 18వ బ్రిక్స్ సదస్సు సెప్టెంబర్‌లో జరగనుంది. ఈ సద




స్సుకు మొత్తం 11 సభ్య దేశాలు హాజర వుతా యి. ఇందులో ఇరాన్ 2024లో సభ్యదేశంగా చేరింది. అప్పుడు రష్యాలో జరిగిన బ్రిక్స్ సద స్సులో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్.. భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇప్పుడు మరోసారి ఇరువురూ ఢిల్లీలో భేటీ అయ్యే అవకాశం ఉంది. బ్రిక్స్ సదస్సు కోసం గత జూన్‌లో ఇండియా సన్నాహక సమావేశం నిర్వహించింది. బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఆ సమయంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కూడా ఇండియా వచ్చారు. ఇరాన్ తర్వాత 2025లో ఇండోనేసియా చేరింది. ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా సభ్యులుగా ఉన్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా బ్రిక్స్ సదస్సుకు హాజరుకానున్నారు.

# ఆగష్టులో భారీ వర్షాలు ఖాయమా

## దేశంలో ఏయే ప్రాంతాల్లో వానలు పడతాయంటే

ప్రస్తుతం దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు కని పిస్తోంది. అయితే, వానాకాలంలో భారీ వర్షా లు నమోదయ్యేది ఆగష్టులోనే. అందుకే ఈ నెలలో కూడా దేశంలో భారీ వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనావేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్ప డ్డ వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉందని యురోపియన్ సెంటర్ ఫర్ మీడి యం రేంజ్ వెదర్ ఫోర్‌క్యాస్ట్స్ (ఈసీఎం డబ్ల్యూఎఫ్) సంస్థ ప్రకటించింది. ఈ సంస్థ అంచనా ప్రకారం వచ్చే 15 రోజుల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో తగినంత వర్షపా తం నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా సెంట్రల్ ఇండియాతోపాటు దేశంలోని తూ ర్పు, పశ్చిమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవ కాశం ఉంది. బంగాళాఖాతాన్ని ఈ సీజన్ రెయిన్ ఫ్యాక్టరీ అంటారు. ఈ కాలంలో వర్షాలకు కారణమయ్యేది ఇదే. దీనికి అనుగు ణంగా ప్రస్తుతం అనేక అల్పపీడన వ్యవస్తలు బంగాళాఖాతంలో భారీ సంఖ్యలో, ఒకదాని తర్వాత ఒకటి ఏర్పడుతున్నాయి. వీటివల్లే దేశంలో వర్షాలకు ఛాన్స్ ఉంది. ఈ అల్పపీ




డన వ్యవస్థలు మెల్లిగా దేశంలోకి కదులు తాయి. వీటివల్ల ఇప్పటికే ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బిహార్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌తోపాటు ఈశాన్య భారతదేశంలో తేమ శాతం పెరిగింది. ఈ కారణంగా ఆగష్టు చివరివారం వరకు వర్షా లకు ఛాన్స్ ఉందని నిపుణులు సూచిస్తు న్నారు. ప్రస్తుతం ఎల్‌నినో కారణంగా దేశ వ్యాప్తంగా వర్షాభావ పరిస్తితులు ఏర్ప డ్డాయి. దీంతో అనేక చోట్ల కరువు పరిస్థితులు నెల కొంటున్నాయి. అందువల్ల బంగాళాఖా తంలో ఏర్పడ్డ వ్యవస్తల వల్ల వర్షాలు కురిస్తే, పరి స్తితుల్లో మార్పు రావొచ్చు. వర్షపు లోటు తగ్గ వచ్చు.

# జనాభా లెక్కల్లో 40 ప్రశ్నలు

## కులం ఎస్సీ ఎస్టీ హోదా ఆధార్ బ్యాంక్ డిటేల్స్ సేకరణ

**న్యూఢిల్లీ:** జనాభా లెక్కల సేకరణకు చెందిన ప్రశ్నావళిని కేంద్ర హోంశాఖ రిలీజ్ చేసింది. 2027 జనాభా లెక్కలసేకరణలో భాగంగా 40 ప్రశ్నలు అడగనున్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ నోటిఫికేషన్ జారీ చేశారు. 1948 జనాభా లెక్కల చట్టం కింద ఆ నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. ఇంటింటి సర్వేలో సమాచార సేకరణ కోసం మొత్తం 40 ప్రశ్నలు వేస్తారు. భౌగోళిక, సామాజిక, విద్యా, ఆర్థిక అంశాల వివరాలను ప్రశ్నావ ళిలో అడగనున్నారు. వ్యక్తి పేరు, ఇంటి యాజమానితో రిలేషన్, లింగం, పుట్టిన తేది, వయసు, మ్యారేజ్ స్టేట్, జీవిత భాగస్వామి పేరు, నేషనాలిటీ లాంటి సమాచారాన్ని సేకరి ంచనున్నారు. ఇక మతపరమైన అంశాల్లో షెడ్యూల్ కులమా లేక షెడ్యూల్ తెగకు చెంది న వారా అని తెలుసుకోనున్నారు. కులం, తల్లితండ్రులు, వైకల్యం, మాతృభాషతో పాటు ఇతర అంశాలను సేకరిస్తారు. అక్షరాస్యత,




డిజిటిల్ లిటిరసీ స్టేటస్ కూడా తెలుసుకుం టారు. కోవిడ్19 టీకా తీసుకున్నారా, ఎన్ని బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి, డాక్యుమెంట్ల వివరాలు, మొబైల్ నెంబర్, ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు వివరాలు కూడా సేకరించనున్నారు. లడాక్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు జనాభా లెక్కల సమాచారాన్ని సేకరించను న్నారు. దేశంలోని మిగితా ప్రాంతాల్లో వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ జరగనున్నది. జనాభా లెక్కల్లో భాగంగా తొలిసారి కులం వివరాలను సేకరించనున్నారు. గత ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ భేటీలో కుల వివ రాల సేకరణ కూడా చేపట్టాలని నిర్ణ యించారు. యావత్ జనాభా లెక్కల ప్రక్రియ మొత్తం డిజిటల్ విధానంలో జరగనున్నది. తొలి దశలో భాగంగా ఇప్పటి హౌజ్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ జరుగుతున్నది. సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆ సమాచారాన్ని సేకరిస్తారు. ఏప్రిల్ 16వ తేదీన ఈ ప్రక్రియ మొదలైంది. దేశవ్యాప్తంగా ఉన్న కట్టడాలు, ఇండ్లు, ఇంటి నిర్మాణాల సమాచారాన్ని ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న విషయం తెలిసిందే. జనాభా లెక్కల నిర్వహణ కోసం కేంద్రం సుమారు 11 వేల కోట్ల బడ్జెట్‌ను కేటా యించింది.

# ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన కేంద్ర

## ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా


**ఢిల్లీ:** ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మం త్రి జేపీ నడ్డా గురువారం ఢిల్లీ ఎయిమ్స్ ఆస్ప త్రిలో చేరారు. గురువారం ఆయన అస్వస్థ తకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఢిల్లీ ఎయిమ్స్‌లో చేర్చారు. ప్రస్తు తం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. జేపీ నడ్డా వయసు 65. ఈ నేపథ్యంలో ఆయ నకు ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు అనేక రకాల పరీక్షలు నిర్వహించారు. వాటిలో కరో నరీ యాంజియోగ్రఫీ పరీక్ష కూడా ఉంది. ప్రస్తుతం జేపీ నడ్డా ఆరోగ్యం నిలకడ గా ఉందని, కార్డియాలజీ వైద్యుల పర్యవే క్షణలో ఉన్నారని ఆస్పత్రివర్గాలు ఒక ప్రకటన లో తెలిపాయి. గురువారం సాయంత్రం ఆయన ఆస్పత్రిలో చేరినట్లు వెల్లడించాయి. అయితే, ఆయనకు గల అనారోగ్య సమస్యకు సంబంధించిన వివరాల్ని మాత్రం వివరించలేదు. సాధారణం గా గుండె రక్త నాళాల్లో ఏదైనా సమస్య, అడ్డంకి ఉందా అని తెలుసుకునేందుకు వైద్యు లు కరోనరీ యాంజియోగ్రఫీ పరీక్ష నిర్వహి



స్తారు. ఇందులో ఏదైనా సమస్య తలెత్తితే అవ సరమైన శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుంది. జేపీ నడ్డా గతంలో బీజేపీ జాతీయాధ్యక్షుడిగా పని చేశారు. ఆ తర్వాత ఆయన కేంద్ర మంత్రి గా బాధ్యతలు చేపట్టారు. దీంతో బీజేపీ జాతీ యాధ్యక్షుడిగా నితిన్ నబిన్ చేపట్టారు. మోదీ క్యాబినెట్‌లో నడ్డా కీలకంగా ఉన్నారు. మోదీ, అమిత్ షాలకు అత్యంత సన్నిహితుడు. ఇదే సమయంలో పార్టీని జాతీయ స్థాయిలో బలోపేతం చేసిన నేతగానే కాకుండా, వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి తెచ్చిన నాయకుడి గానూ నడ్డాకు పేరుంది.

### పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

## సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత



**ఢిల్లీ:** పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను కూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో రాహుల్‌పై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును కొట్టివే సింది. ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకు న్నట్లు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకో ర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలాలో పర్యటిస్తు ండగా రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయితే, రాహుల్ ఉద్దేశ పూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే లాయర్.. రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు. స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనికి యూపీ ప్రభుత్వం బదులిస్తూ ఒక అఫిడవిట్ సమర్పించింది. ఈ కేసులో రాహుల్ గాంధీపై 153 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదైందని, దీనిపై విచారణ జరిపేందుకు అవసరమైన అనుమతుల్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తీసుకోలేదని సుప్రీంకోర్టు గుర్తించింది. యూపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఈ వివరణ ఉంది. దీంతో రాహుల్ గాంధీపై నమోదైన పిటిషన్‌పై విచారణకు అర్హత లేదని భావిస్తూ.. సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టివేసింది. ఇదే సమయంలో..

స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన అంశాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని రాహుల్‌కు సూచించింది.

పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకో ర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసి న వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమి నల్ పరువునష్టం కేసును సుప్రీంకోర్టు కొట ్టివేసింది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ హైకోర్ట్ ఎర్రకోట సహా కీలక

## ప్రదేశాలకు బాంబు బెదిరింపు హై అలర్ట్

**ఢిల్లీ:** దేశం ఒకపక్క స్వాతంత్ర్య దిన వేడుకల కు సిద్ధమవుతుంటే.. మరోపక్క దేశ రాజధా నికి మాత్రం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీలోని ఎయిర్‌పోర్టు, ఎర్రకోట, హైకోర్ట్ సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందుకు సంబంధించి శుక్రవారం అధికారులకు ఒక ఈమెయిల్ వచ్చింది. దీనిలో ఢిల్లీలోని కోర్టులు, రైళ్లలో పేలుళ్లకు పాల్పడతామని హెచ్చరించారు. ఆగష్టు 15న ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో ఉంది. అందులోనూ ఢిల్లీ హైకోర్టును ఆగష్టు 15న మధ్యాహ్నం 2.11 గంటలకు పేల్చేస్తామని కూడా పేర్కొన్నారుఢిల్లీని ఖలిస్తాన్‌లో భాగం గా చేయాలనే లక్ష్యంతో ఈ పేలుళ్లు జరుపు తామని మెయిల్‌లో పేర్కొన్నారు. సిక్కులకు న్యాయం చేయడంలో ఢిల్లీ హైకోర్టు విఫలమై నట్లు, అందులోనూ 1984లో జరిగిన సిక్కు అల్లర్ల కేసులో బాధిత సిక్కులకు కోర్టు న్యాయ ం చేయలేకపోయిందని, అందుకే ఢిల్లీ హైకో ర్టును టార్గెట్ చేశామని మెయిల్‌లో వివరిం చారు. ఢిల్లీలో ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3ని పేల్చేస్తామన్నారు. జామ్‌నగర్ హౌజ్, ఝండేవాలన్ బిల్డింగ్ వంటివాటికి కూడా బాంబు ముప్పు ఉంది. ఈ బాంబు హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీ పోలీ



సులు, భద్రతా బలగాలు హై అలర్ట్ ప్రకట ించారు. బాంబు బెదిరింపులు ఉన్న ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గట్టి నిఘా, బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లలో తనిఖీలు చేపడుతున్నారు. ఇతర పబ్లిక్ ప్లేసులలో కూడా తనిఖీలు చేపట్టారు. ఢిల్లీ హైకోర్టు, ఎయిర్‌పోర్టులలో భద్రతను మరింతకట్టుదిట్టం చేశారు. శనివారం, ఆగష్టు 15న ఢిల్లీలో స్వాతంత్ర్య దిన వేడు కలు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ వేడుకల కోసం ఢిల్లీ నగరంలోని ఎర్రకోట ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. వేడుకల కోసం మండి హౌజ్ మెట్రో స్టేషన్, ఐటీవో బిల్డింగులను అంద ంగా అలంకరించారు.

# అతని వద్ద 200 ఫోటోలు

## 20 ఏళ్ల జైలుశిక్ష పడే అవకాశం

**వాషింగ్టన్:** పిల్లల లైంగిక వేధింపులకు చెందిన డిజిటల్ మెటీరియల్‌ను సేకరించిన కేసులో భారతీయ సంతతి వ్యక్తి అభిషేక్ విజయ్‌కుమార్‌ను అమెరికా కోర్టు శిక్షించనున్నది. న్యూజెర్సీలోని హాస్‌బ్రౌక్ హైట్స్‌లో నివాసం ఉండే అతను తన నేరాన్ని అంగీకరించాడు. రజస్వల దశ దాటని చిన్నారులకు చెందిన ఇమేజ్‌లు, వీడియోలు కూడా కలిగి ఉన్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. 2024 మార్చిలో నిందితుడు కావాలనే ఆ మెటీరియల్‌ను సేకరించినట్లు కోర్టులో రుజువైంది. విజయ్‌కుమార్ వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ డివైసెల్లో.. పిల్లల లైంగిక వేధింపులకు చెందిన కనీసం 200 ఇమేజ్‌లు ఉన్నట్లు గుర్తించారు. మూడేళ్ల చిన్నారిని లైంగికంగా వేధిస్తున్న ఓ వ్యక్తి ఇమేజ్ కూడా అతని డివైస్‌లో ఉన్నది. పిల్లలపై లైంగిక వేధింపులు ఆపేందుకు ఎఫ్




బీఐ నిరంతరం పోరాటం చేస్తుందని అసిస్టెంట్ అటార్నీ జనరల్ ఏ టైసెన్ దువా తెలి పారు. పిల్లల లైంగిక వేధింపులకు చెందిన ఇమేజ్‌లు కలిగి ఉన్న కేసులో నిందితుడు విజయ్‌కుమార్‌కు సుమారు 20 ఏళ్ల జైలుశిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. 2027, జనవరి ఆరో తేదీన తుది తీర్పు, శిక్షను వెలువ రించనున్నారు. అమెరికా శిక్షాస్మృతి మార్గ దర్శకాల ప్రకారం శిక్షను ఖరారు చేయ నున్నారు.

### షాపింగ్ యాప్‌తో బిల్ గేట్స్ కుమార్తె అక్రమార్జన

## నేరం రుజువైతే 20 ఏళ్ల జైలుశిక్ష

**న్యూయార్క్:** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కుమార్తె ఫోబే గేట్స్ తన స్టార్టప్ కంపెనీ ఫియా మార్కెటింగ్ యాప్‌తో అక్రమార్జనకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని రాసింది. కుకీ స్టఫింగ్ స్కీమ్‌తో .. తన యాప్‌లో యూజర్స్‌ను తప్పు దోవ పట్టింది, ఆ తర్వాత అమ్మకాలపై అక్రమ రీతిలో కమీషన్లు తీసుకున్నట్లు ఫోబే గేట్స్ పై ఆరోపణలు వచ్చాయి. స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ సోఫియా కియన్నాతో కలిసి ఫోబే గేట్స్.. ఫియా అనే మార్కెటింగ్ యాప్ ను రిలీజ్ చేశారు. డిజిటల్ షాపింగ్‌కు సంబంధి ంచిన చీప్ ప్రోడక్ట్స్, డిస్కౌంట్ కోడ్స్ ఆ




యాప్ ద్వారా గుర్తించవచ్చు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే యూజర్ బ్రౌజర్లకు ట్రాకింగ్ కుకీలను ఆటోమెటిక్‌గా పంపుతున్నారని, షాపింగ్ చేసేవారు తమ కూపన్లు, లింకులను వాడకున్నా.. ఫియా కంపెనీ మాత్రం సేల్స్‌పై కమీషన్లు రాబట్టినట్లు బ్లూమ్‌బర్గ్ తన రిపోర్టులో తెలిపింది.

# షుగర్ ఫ్రీ లేదా డైట్ సోడాలను తాగవచ్చా

## వీటిని తాగితే బరువు పెరగరా

బరువు తగ్గాలని ప్రయత్నించే చాలామంది సాధారణ శీతల పానీయాలకు బదులుగా షుగర్-ఫ్రీ లేదా డైట్ సోడాలను ఎంచుకుంటారు. క్యాలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి ఇవి బరువు తగ్గేందుకు సహాయపడతాయని చాలామంది భావిస్తారు. అయితే కేవలం క్యాలరీలను తగ్గించడం మాత్రమే బరువు నియంత్రణకు సరిపోదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా తరచూ డైట్ డ్రింక్స్ తీసుకున్నప్పటికీ పొట్ట చుట్టూ కొవ్వు తగ్గకపోవడం లేదా సాయంత్రం సమయంలో తీపి పదార్థాలపై కోరిక పెరగడం వంటి సమస్యలు ఉంటే ఆహారపు అలవాట్లను మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. షుగర్-ఫ్రీ డ్రింక్స్‌లో సాధారణ చక్కెరకు బదులుగా కృత్రిమ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. ఇవి క్యాలరీలను తగ్గించినప్పటికీ, మెదడుకు తీపి రుచి అందడం వల్ల గ్లూకోజ్ వస్తుందని ఆశించే పరిస్థితి ఏర్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఆశించిన గ్లూకోజ్ అందకపోతే కొంతమందిలో తీపి పదార్థాలపై కోరిక మరింత పెరుగుతుంది. ఫలితంగా ఇతర ఆహారాలను ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది.



**పేగ బ్యాక్టీరియాపై ప్రభావం..**

అస్పార్టేమ్, సుక్రలోజ్ వంటి కృత్రిమ స్వీటెనర్లు ఆరోగ్యకరమైన పేగు బ్యాక్టీరియాపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. పేగు ఆరోగ్యంలో మార్పులు శరీరంలోని వాపు, బరువు నియంత్రణ వంటి అంశాలతో సంబంధం కలిగి ఉంటాయి. అయితే ఈ అంశాలపై వ్యక్తుల మధ్య ప్రభావం భిన్నంగా ఉంటుంది. డైట్ సోడాలు, ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా మన దేశంలో సులభంగా లభించే సహజ పదార్థాలతో తయారయ్యే పానీయాలను ఎంచుకోవాలి. వీటిలో సత్తు షర్బత్, మసాలా మజ్జిగ, పుదీనా నిమ్మరసం, తాజా కొబ్బరి నీరు వంటి పానీయాలు ఉన్నాయి. సత్తు షర్బత్‌లో మొక్కల ఆధారిత ప్రోటీన్, ఫైబర్ ఉంటాయి. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వేసవిలో చల్లగా తీసుకునే సత్తు షర్బత్‌కు బదులుగా డైట్ సోడాను ఎంచుకునే అలవాటును మార్చుకోవచ్చు. మసాలా మజ్జిగలో సహజ ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి పేగు ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. మధ్యాహ్నం తర్వాత పొట్ట ఉబ్బరం, బరువుగా అనిపించడం వంటి సమస్యలు ఉన్నవారికి మజ్జిగ మంచి ప్రత్యామ్నాయంగా ఉంటుంది.


**లెమనేడ్..**

పుదీనా, నిమ్మరసం, రాక్ సాల్ట్‌తో తయారు చేసే మింట్ లెమనేడ్ కూడా మరో ప్రత్యామ్నాయం. ఇది జీర్ణవ్యవస్థకు ఉపశమనం కలిగించడంతోపాటు శరీరంలో ఎలక్ట్రోలైట్‌లను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుంది. తాజా కొబ్బరి నీటిని కూడా డైట్ సోడాలకు బదులుగా తీసుకోవచ్చు. ఇందులో పొటాషియం సహా కొన్ని ఎలక్ట్రోలైట్లు ఉంటా యి. చక్కెర ఎక్కువగా కలిపిన శీతల పానీ యాలకు బదులుగా సహజమైన పానీయాన్ని ఎంచుకోవాలనుకునేవారికి ఇది ఒక ఎంపికగా ఉంటుంది. అయితే బరువు తగ్గడ ంలో ఒక్క పానీయం మాత్రమే కీలక పాత్ర పోషించదు. మొత్తం ఆహారం, శారీరక శ్రమ, నిద్ర, రోజువారీ జీవనశైలి వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. డైట్ సోడాను పూర్తిగా మానేయడం తప్పనిసరి అని ఈ సమాచారంతో నిర్ధారించలేం. కానీ తక్కువ పోషక విలువ కలిగిన పానీయాల స్థానంలో సహజ పదార్థాలతో తయారైన పోషక విలువ ఉన్న పానీయాలను ఎంచుకోవడం సమతుల్య ఆహారంలో భాగంగా ఉపయోగపడుతుంది.

# దేశంలో పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్య

## చిన్నారుల్లోనూ పెరుగుతున్న ముప్పు

దేశంలో ఫ్యాటీ లివర్ సమస్యను గతంలో ప్రధానంగా అధిక మద్యం సేవించే వారిలో కనిపించే వ్యాధిగా భావించేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారుతోంది. ఊబకాయం, మధుమేహం, రక్తపోటు, శారీరక శ్రమ లేకపోవడం వంటి జీవక్రియ సంబంధిత సమస్యల కారణంగా మద్యం తీసుకోని వారిలోనూ ఫ్యాటీ లివర్ కేసులు పెరుగుతున్నాయి. ఈ ఎని ప్రస్తుతం మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ స్టియాటోటిక్ లివర్ డిసీజ్ అని పిలుస్తున్నారు. ఇటీవలి జాతీయ, అంతర్జాతీయ అధ్యయనాల సమీక్ష ప్రకారం భారత దేశ జనాభాలో సుమారు 16 నుంచి 32 శాతం మంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నట్లు అంచనా. అంటే దాదాపు 12 కోట్ల మందికి ఈ సమస్య ఉండే అవకాశం ఉంది. వ్యాధి ఎక్కువగా ఎలాంటి లక్షణాలు లేకుండానే కొనసాగుతుండటంతో చాలామందికి తమకు ఫ్యాటీ లివర్ ఉందనే విషయం కూడా తెలియడం లేదని నిపుణులు చెబుతున్నారు. అందుకే ముందస్తు పరీక్షలు, నిర్ధారణ, జీవనశైలిలో మార్పులు అవసరమవుతున్నాయి.



**ఆందోళన కలిగిస్తున్న విషయాలు..**

26 వేల మందికి పైగా పాల్గొన్న 50 అధ్యయనాల సమగ్ర విశ్లేషణలో కూడా ఆందోళన కలిగించే విషయాలు వెల్లడయ్యాయి. భారతీయ పెద్దల్లో సుమారు 38.6 శాతం మందికి గతంలో నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌గా పిలిచే సమస్య ఉన్నట్లు అంచనా వేశారు. ముఖ్యంగా ఊబకాయం లేదా టైప్-2 మధుమేహం వంటి మెటబాలిక్ సమస్యలు ఉన్నవారిలో ఈ సంఖ్య 52.8 శాతానికి చేరింది. అంటే ఈ అధిక ప్రమాదం ఉన్న వర్గాల్లో ప్రతి ఇద్దరిలో ఒకరికి పైగా ఫ్యాటీ లివర్ ఉండే అవకాశం ఉందని విశ్లేషణ సూచిస్తోంది. ఈ సమస్య పెద్దలకు మాత్రమే పరిమితం కావడం లేదు. పిల్లల్లో కూడా ఫ్యాటీ లివర్ కేసులు పెరుగుతున్నాయి. మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం, చిన్న వయసులోనే ఊబ కాయం పెరగడం ఇందుకు ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. పిల్లల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి సగటు ప్రాబల్యం 35.4 శాతంగా ఉండగా, ఊబకాయం ఉన్న పిల్లల్లో ఇది ఏకంగా 63.4 శాతానికి పెరిగినట్లు విశ్లేషణ వెల్లడించింది. చిన్న వయసులోనే ఫ్యాటీ లివర్ రావడం భవిష్యత్తులో దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, ఇతర జీవక్రియ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల పిల్లల్లో అధిక బరువు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక చురుకుదనం లేకపోవడం వంటి అంశాలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదు.

**అనేక వర్గాల ప్రజలు ప్రభావితం..**

ఫ్యాటీ లివర్ సమస్యకు వయసు, ఉద్యోగం లేదా నివసించే ప్రాంతంతో సంబంధం లేకుండా వివిధ వర్గాల ప్రజలు ప్రభావితమవుతున్నారు. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చుని పనిచేసే ఐటీ ఉద్యోగుల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తున్నట్లు కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎక్కువసేపు కూర్చోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం వంటి అంశాలు జీవక్రియలో మార్పులకు దారితీస్తాయి. కర్ణాటకతోపాటు ఉత్తర భారతంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన కొన్ని అధ్యయనాల్లోనూ ఫ్యాటీ లివర్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, ఇన్సులిన్ రెసిస్టెన్స్, మధుమేహం వంటి సమస్యలు ఫ్యాటీ లివర్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలుగా గుర్తించారు. అయితే ఈ వ్యాధి చాలాసార్లు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతుంది. కాలేయం గణనీయంగా దెబ్బతినే వరకు కొందరిలో సమస్య బయట పడదు. దీంతో చాలామంది ఆలస్యంగా వైద్యులను సంప్రదించే పరిస్థితి ఏర్పడుతోంది.

**ముందుగా గుర్తించాలి..**

మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు లేదా ఇతర జీవక్రియ సమస్యల కోసం పరీక్షలు చేయించుకునే సమయంలోనే ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని కూడా పరిశీలించడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా ఒకేసారి సంబంధిత ఆరోగ్య సమస్యలను గుర్తించడం ద్వారా ప్రమాదంలో ఉన్నవారిని ముందుగానే గుర్తించి జీవనశైలిలో మార్పులు చేయించేందుకు అవకాశం ఉంటుంది. ఫ్యాటీ లివర్‌ను నివారించడంలో జీవనశైలిలో మార్పులు కీలక పాత్ర పోషిస్తాయి. ఆరో గ్యకరమైన శరీర బరువును కొనసా గించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర కలిగిన పానీయాలను తగ్గించడం వంటి చర్యలు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలను నియంత్రణలో ఉంచడం కూడా ముఖ్యమే. రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో ఫ్యాటీ లివర్ భారం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనాలు సూచిస్తున్న నేపథ్యంలో, ముందస్తు గుర్తింపు, సరైన పరీక్షలు, ప్రజల్లో అవగాహన పెంపు అవసరమవుతోంది. ముఖ్యంగా గ్రామీణ, ఆరోగ్య సేవలు తక్కువగా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తరించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. సకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి తీవ్రమైన కాలేయ సమస్యల భారం కూడా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# స్వైన్ ఫ్లూ జలుబు రెండూ ఒకేలా అనిపించినా

## వేర్వేరు తేడాలేమిటి ఏం జాగ్రత్తలు తీసుకోవాలి

హెచ్1ఎన్1 లేదా స్వైన్ ఫ్లూ లక్షణాలు చాలాసార్లు సాధారణ జలుబు లక్షణాల మాదిరిగానే కనిపిస్తాయి. అయితే రెండు ఇన్ఫెక్షన్ల మధ్య కొన్ని ముఖ్యమైన తేడాలు ఉన్నాయి. ముఖ్యంగా అకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, చలి, తలనొప్పి, విపరీతమైన నీరసం వంటి లక్షణాలు ఒకేసారి కనిపిస్తే హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్‌ను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రారంభ లక్షణాలను గుర్తించడం ద్వారా అవసరమైన వైద్య సహాయం సకాలంలో పొందే అవకాశం ఉంటుంది. హెచ్1ఎన్1 అంటే ఇన్‌ఫ్లుయెంజా ఎ వైరస్‌కు చెందిన ఒక రకం. ఇది ముక్కు, గొంతు, కొన్నిసార్లు ఊపిరితిత్తులను ప్రభావితం చేసే అంటువ్యాధి. ఇది సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు లేదా సమీపంలో శ్వాస తీసుకున్నప్పుడు వెలువడే శ్వాసకణాల ద్వారా ఇది ఇతరులకు వ్యాపిస్తుంది. 2009లో ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిన ఇన్ఫ్లుయెంజా మహమ్మారి సమయంలో హెచ్1ఎన్1 వైరస్‌పై పెద్ద ఎత్తున దృష్టి నిలిచింది.



**అకస్మాత్తుగా జ్వరం వస్తే..**

హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్ తొలి రోజున సాధారణంగా అకస్మాత్తుగా జ్వరం రావడం ముఖ్యమైన సంకేతంగా కనిపిస్తుంది. శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 100 డిగ్రీల ఫారెన్‌హీట్ లేదా 37.8 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంటుంది. జ్వరంతోపాటు తీవ్రమైన ఒళ్లు నొప్పులు, చలి, వణుకు, తలనొప్పి, విపరీతమైన నీరసం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. సాధారణ జలుబుతో పోలిస్తే హెచ్1ఎన్1లో ఒళ్లు నొప్పులు ఎక్కువగా తీవ్రంగా ఉండే అవకాశం ఉంటుంది. కండరాల్లో నొప్పి, శరీరం మొత్తం బలహీనంగా అనిపించడం, రోజువారీ పనులు చేయడానికి కూడా శక్తి లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. అకస్మాత్తుగా జ్వరంతోపాటు చలి, వణుకు, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, తలనొప్పి, విపరీతమైన అలసట కనిపిస్తే కూడా అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి లక్షణాలు ఒకదానితో ఒకటి కలిసి కనిపిస్తే వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

**నిరంతరం తలనొప్పి..**

కొంతమందిలో నిరంతరంగా ఉండే తలనొప్పి కూడా హెచ్1ఎన్1కు సంబంధించిన లక్షణంగా కనిపిస్తుంది. అయితే ఒక్క తలనొప్పి ఆధారంగా హెచ్1ఎన్1 ను నిర్ధారించలేమని, ఇతర లక్షణాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. హెచ్1ఎన్1 శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేయడం వల్ల పొడి దగ్గు వస్తుంది. గొంతు, శ్వాసనాళాల్లో కలిగే వాపు లేదా చికాకు కారణంగా పొడి, పదేపదే వచ్చే దగ్గు కొన్ని రోజులు లేదా వారాల పాటు కొనసా గుతుంది. ఈ ఇన్ఫెక్షన్‌లో విపరీతమైన అలసట కూడా కనిపిస్తుంది. సాధారణ జలుబులో ఉండే స్వల్ప అలసటతో పోలిస్తే హెచ్1ఎన్1లో నీరసం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. శరీరంలో ఇన్ఫెక్షన్‌కు వ్యతిరేకంగా జరిగే బలమైన రోగనిరోధక ప్రతిస్పందన కారణంగా బలహీనత, శక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలనిపించడం వంటి సమస్యలు వస్తాయి. హెచ్1ఎన్1, సాధారణ జలుబు మధ్య కొన్ని తేడాలను గమనించవచ్చు. హెచ్1ఎన్1లో జ్వరం సాధారణంగా అకస్మాత్తుగా వస్తుంది, అయితే సాధారణ జలుబులో జ్వరం చాలా అరుదుగా ఉంటుంది. హెచ్1ఎన్1లో ఒళ్లు నొప్పులు, అలసట తీవ్రంగా ఉంటాయి. చలి, వణుకు కూడా హెచ్1ఎన్1లో ఎక్కువగా కనిపిస్తాయి. మరోవైపు సాధారణ జలుబులో తుమ్ములు, ముక్కు కారడం ఎక్కువగా కనిపిస్తాయి. హెచ్1ఎన్1లో తలనొప్పి తరచూ ఉండే అవకాశం ఉంటుంది.

**తీవ్రమైన ఒళ్లు నొప్పులు..**

అకస్మాత్తుగా అనారోగ్యం మొదలవడం, అధిక జ్వరం, తీవ్రమైన బలహీనత, ఒళ్లు నొప్పులు, ఛాతీలో అసౌకర్యం, తగ్గకుండా కొనసాగే దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే సాధారణ జలుబుగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు. ఇలాంటి లక్షణాలు హెచ్1ఎన్1 వంటి ఇన్ఫెక్షన్‌కు సంకేతాలు అవుతాయని గుర్తించి వైద్య సలహా తీసుకోవడం మంచిది. కొన్ని సందర్భాల్లో ఇన్ఫెక్షన్ తీవ్రమై అత్యవసర వైద్య పరిస్థితిగా మారుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర ఛాతీ నొప్పి, పెదాలు లేదా ముఖం నీలం రంగులోకి మారడం, గందరగోళం, తీవ్రమైన డీహైడ్రేషన్ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. మొదట లక్షణాలు తగ్గిన తర్వాత మళ్లీ తీవ్రంగా మారినా నిర్లక్ష్యం చేయకూడదు. గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు, మధుమేహం ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారికి తీవ్రమైన హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ వర్గాలకు చెందిన వారు లక్షణాలను మరింత జాగ్రత్తగా గమనించాలి.

**ఏం చేయాలి..**

హెచ్1ఎన్1 నుంచి రక్షణ పొందేందుకు ప్రతి సంవత్సరం ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడం, చేతులను తరచూ శుభ్రంగా కడుక్కోవడం, దగ్గేటప్పుడు లేదా తుమ్మేటప్పుడు సరైన శ్వాసకోశ మర్యాద పాటించడం వంటి చర్య లు సహాయపడతాయి. ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తు లకు దగ్గరగా ఉండకుండా జాగ్రత్తపడటం, అనారోగ్యంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవడం ద్వారా వైరస్ వ్యాప్తిని తగ్గించవచ్చు. హెచ్1ఎన్1, సాధారణ జలుబు లక్షణాలు ఒకేలా కనిపిం చినప్పటికీ, అకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్ర మైన ఒళ్లు నొప్పులు, చలి, విపరీతమైన నీరసం, నిరంతర దగ్గు వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలి.

ముఖ్యంగా తీవ్ర మైన లక్షణాలు ఉన్నప్పుడు స్వయంగా మందులు తీసుకోవడం కంటే సకాలంలో వైద్య సలహా తీసుకోవడం ద్వారా సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.

# డయాబెటిస్ ఉన్నవారు పనస గింజలు తినొచ్చా




పనసపండు అంటే చాలామందికి ఇష్టమే. దాని తియ్యటి రుచి, ప్రత్యేకమైన వాసన ఎంతో ఆకట్టుకుంటాయి. పనసపండు తిన్న తర్వాత చాలామంది గింజలను పడేస్తుంటారు. కానీ పనస గింజల్లో కూడా ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిలో ప్రొటీన్, ఫైబర్, ఒమేగా-3, ఒమేగా-6 వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఏ, సీ, ఈ, బీ విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి పోషకాలు ఉంటాయి.

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. పనస గింజల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడంలో ఉపయోగపడవచ్చు. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు ఎక్కువసేపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. దీంతో తరచుగా తినాలనే కోరిక తగ్గి, బరువు నియంత్రణకు కొంత సహాయపడవచ్చు. పనస గింజల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు గుండె ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు. అలాగే పనస గింజల్లో ఐరన్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి అవసరం. విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఉపయోగపడవచ్చు.

**డయాబెటిస్ ఉన్నవారు పనస గింజలు తినొచ్చా?**

మధుమేహం ఉన్నవారు పనస గింజలను ఉడికించి లేదా తక్కువ నూనెతో వండుకుని పరిమితంగా తీసుకోవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ ఆహారం జీర్ణం అయ్యే వేగాన్ని నెమ్మదించడంలో సహాయపడుతుంది. దీంతో భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా పెరగకుండా ఉండేందుకు కొంత ఉపయోగపడవచ్చు.

అయితే పనస గింజలు మధుమేహాన్ని నయం చేస్తాయని లేదా రక్తంలో చక్కెర స్థాయిని కచ్చితంగా నియంత్రిస్తాయని చెప్పలేం. మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో వీటిని చేర్చుకునే ముందు, ముఖ్యంగా మందులు వాడుతున్నట్లయితే, వైద్యుల లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

# చిన్నారులకు సోషల్ మీడియా అలవాటైతే చదువుల్లో రాణించలేరు అధ్యయనంలో వెల్లడి

సోషల్ మీడియా వినియోగం పిల్లల్లో రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, చిన్న వయసులోనే సోషల్ మీడియాకు పరిచయం చేయడం వారి చదువుపై, ఏకాగ్రతపై, మెదడు అభివృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై తాజాగా ఒక అధ్యయనం ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మధ్య పాఠశాల వయసులోనే సోషల్ మీడియా ఖాతాలు ప్రారంభించిన పిల్లల్లో గణితం, భాషా నైపుణ్యాలకు సంబంధించిన పరీక్షల్లో పనితీరు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ప్రభావం ఉన్నత తరగతులకు వెళ్లే కొద్దీ మరింత స్పష్టంగా కనిపించినట్లు అధ్యయనం పేర్కొంది. ఈ అధ్యయనంలో 5వేల మందికి పైగా విద్యార్థుల డేటాను పరిశీలించారు. 7 నుంచి 16 ఏళ్ల వయసు వరకు వారి విద్యా ప్రగతిని పర్యవేక్షించి, సోషల్ మీడియా ఖాతాలు ప్రారంభించిన సమయం, గణితం, భాషా నైపుణ్యాలకు సంబంధించిన ప్రామాణిక పరీక్షల ఫలితాలను పోల్చారు. 83 శాతానికి పైగా విద్యార్థులు 9వ తరగతికి చేరుకునేలోపే, అంటే సుమారు 14 ఏళ్లలోపు, తొలిసారిగా సోషల్ మీడియా ఖాతాలను సృష్టించినట్లు గుర్తించారు.



**10వ తరగతి వచ్చే వరకు తగ్గుతున్న ప్రతిభ..**

6వ తరగతిలో, అంటే సుమారు 11-12 ఏళ్ల వయసులో సోషల్ మీడియా ఖాతాలు ప్రారంభించిన విద్యార్థులు 9వ తరగతి లేదా ఆ తర్వాత సోషల్ మీడియాలోకి వచ్చిన వారితో పోలిస్తే 10వ తరగతికి చేరుకునే సమయానికి మాతృభాషా నైపుణ్యాల్లో 0.22 స్టాండర్డ్ డివియేషన్లు, గణితంలో 0.27 స్టాండర్డ్ డివియేషన్లు తక్కువ స్కోర్లు సాధించినట్లు అధ్యయనం వెల్లడించింది. అలాగే చిన్న వయసులోనే సోషల్ మీడియాకు అలవాటు పడిన విద్యార్థులు సెకండరీ పాఠశాలలో ఒక తరగతిని మళ్లీ చదివే అవకాశం ఎక్కువగా ఉండడంతోపాటు, అత్యుత్తమ మార్కులు సాధించే అవకాశాలు కూడా తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇంగ్లిష్‌ను విదేశీ భాషగా నేర్చుకునే విషయంలో మాత్రం పెద్దగా ప్రతికూల ప్రభావం కనిపించలేదు. దీనికి కారణం డిజిటల్ కంటెంట్‌లో ఇంగ్లిష్ విస్తృతంగా ఉండటమేనని అధ్యయనం సూచించింది. అయితే బీజగణితం, క్లిష్టమైన పఠన అవగాహన వంటి ఎక్కువ ఏకాగ్రత, తార్కిక ఆలోచన అవసరమయ్యే ప్రాథమిక విద్యా నైపుణ్యాలపై ప్రభావం ఎక్కువగా కనిపించింది. చిన్న వయసులో సోషల్ మీడియా వినియోగం చదువుపై ఎందుకు ప్రభావం చూపుతుందనే దానికి పిల్లల మెదడు అభివృద్ధి ఒక ముఖ్యమైన కారణంగా పరిశోధకులు పేర్కొన్నారు.

# శుభవార్త స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ స్పెషల్ ఆఫర్లు




**విజయవాడ:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ వినూత్నంగా కొన్ని ఆఫర్లు తీసుకువచ్చింది. ఈ మేరకు బీఎస్ఎన్ఎల్ ఎం. శేషాచలం ఓ ప్రకటనలో తెలిపారు. ఫ్రీడం 2.0 ఆఫర్ కింద ఒక్క రూపాయికే సిమ్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మధ్య ఓటీటీలను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారని తెలిపారు. నెలకు రూ.1,111 ఫైబర్ సూపర్ ప్లస్ అందిస్తున్నామని అన్నారు. ఓటీటీ ప్లాన్ 200 వీఎజూం హై-స్పీడ్‌తో ఇంటర్నెట్ ఇస్తున్నామని.. ఈ ప్లాన్‌లో నెలకు 5000+దీ నెట్ వర్తిస్తుందని వివరించారు. 25 నుంచి 27 ను ప్లాట్‌ఫారమ్‌లు అందిస్తామని తెలిపారు. అపరిమిత 24ఇ7 వాయిస్ కాల్స్ డ్యూయల్-బ్యాండ్ ఔఱ-ఫీఱ వాచీ రౌటర్‌ను కూడా అందిస్తామని వెల్లడించారు. బీఎస్ఎన్ఎల్ శాటిలైట్ ఫోన్‌ను కూడా రీ లాంచ్ చేశామని ప్రకటించారు.

లక్ష రూపాయల్లో ఐ ఫోన్ తీసుకుంటే.... అది సిమ్ లేకుండా పనిచేయదని బీఎస్ఎన్ఎల్ అన్నారు. అదే ఖర్చుతో శాటిలైట్ ఫోన్ తీసుకుంటే సిమ్‌తో వస్తుందని... దేశంలో ఎక్కడైనా ఇది పనిచేస్తుందని తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ సాంకేతికతతో 4జీ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్‌కు లక్ష సిగ్నల్ టవర్లు ఉన్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో బీఎస్ఎన్ఎల్‌కు 6850 టవర్లు ఉన్నాయని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ఇకపై టెలికాం సేవలతో పాటు హార్డ్‌వేర్ సేవలను సైతం అందిస్తుందని చెప్పుకొచ్చారు.

**గత ఏడాది రూ.24 వేల కోట్ల ఆదాయం..**

మారుతున్న సాంకేతికతలకు అనుగుణంగా ఈ సిమ్ సేవలు అందిస్తోందని బీఎస్ఎన్ఎల్ అన్నారు. జాతీయ స్థాయిలో గత ఏడాది బీఎస్ఎన్ఎల్ రూ.24 వేల కోట్ల ఆదాయాన్ని గడించిందని చెప్పారు. ఏపీలో గత ఏడాది రూ.1100 కోట్ల ఆదాయం సాధించిందని.. ఈ ఏడాది రూ.1400 కోట్ల లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 5జికి ప్రస్తుతం ట్రయల్స్ నడుస్తున్నాయని చెప్పారు. మరో 5 నుంచి 6 నెలల్లో సేవలు అందుబాటులోకి వస్తున్నాయని బీఎస్ఎన్ఎల్ జ+వీ ఎం. శేషాచలం పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో క్లౌడ్‌యాంగిల్స్ జీఈసీ



**హైదరాబాద్:** అమెరికాకు చెందిన ప్రముఖ డీప్‌టెక్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ సంస్థ క్లౌడ్‌యాంగిల్స్.. హైదరాబాద్‌లో తమ గ్లోబల్ ఇంజనీరింగ్ సెంటర్(జీఈసీ)ను ప్రారంభించినట్లు ప్రకటించింది. అంతర్జాతీయ మార్కెట్లకు అవసరమైన అత్యా??ధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని.. వచ్చే రెండేళ్లలో దాదాపు 1,000 మంది ఇంజనీర్లకు పెంచుతూ సామర్థ్యాన్ని మరింత విస్తరించనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ కేంద్రం ద్వారా డిజిటల్ టెక్నాలజీ, అప్లికేషన్ డెవలప్‌మెంట్, ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, ఏఐ, ఆటోమేషన్, డిజిటల్ ప్రొడక్టివిటీ, ఇన్నోవేషన్, కార్పొరేట్ సిస్టమ్స్ వంటి విభాగాల్లో క్లౌడ్‌యాంగిల్స్ సేవలను అందించనుంది.

ఈ నెల 11న తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ జీఈసీని ప్రారంభించారు.

# బంగారం ధరలు మళ్లీ డౌన్ నేడు ఎంత తగ్గాయంటే




భారత్‌లో బంగారం ధరలు నేడు మరోసారి తగ్గాయి. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడంతో నేడు భారత్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.710 మేర తగ్గింది. గురువారం కూడా పసిడి ధర రూ.1,260 మేర తగ్గిన విషయం తెలిసిందే. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (ఆగస్టు 14) ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,52,890గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ.650ల మేర తగ్గి రూ.1,40,1 50కు చేరుకుంది. 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,670 వద్ద కొనసాగుతోంది.

## ట్యాక్స్ పేయర్లు రూ.6000 కట్టాలని ట్యాక్స్ నోటీసులొస్తున్నాయ్ మీకూ వస్తే ఏం చేయాలంటే




ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు ప్రక్రియ ముగిసింది. లక్షల మంది ట్యాక్స్ పేయర్లు తమ రీఫండ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ట్యాక్స్ పేయర్లను లక్ష్యంగా చేసుకుని కొత్త రహా మోసాలకు పాల్పడుతున్నారు. కొంత మంది పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ నుంచి నోటీసులు పంపించినట్లు పంపించి మోసగించే ప్రయత్నాలు చేశారు. 'మీరు రూ.6000 పన్ను బకాయి చెల్లించాలి. లేదంటే మీ బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ అవుతాయి' అంటూ ఆదాయపు పన్ను శాఖ పేరుతో ఎస్ఎంఎస్‌లు, ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. ఇలా మీకు వస్తో ఖంగారు పడవద్దని సూచిస్తోంది ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ ఇదొక నకిలీ నోటీసు అని, ఇలాంటి లింక్స్‌పై క్లిక్ చేయవద్దని హెచ్చరించింది.ఫిషింగ్ స్కామ్ ఎలా చేస్తారుసైబర్ నేరగాళ్లు పంపించే ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్ మెసేజ్‌లో లేదా ఇ-మేయిల్‌లలో అచ్చం ఆదాయపు పన్ను శాఖ పంపినట్లే ఉండే ఒక లింక్ ఉంటుంది. తక్షణమే రూ.6000 బకాయి చెల్లించండి, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఆ మెసేజ్‌లో భయపెడతారు. అందులో ఉన్న లింక్ పై క్లిక్ చేయగానే అది ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌ను పోలి ఉండే ఒక నకిలీ వెబ్‌సైట్‌కు రీడైరెక్ట్ చేస్తుంది. అక్కడ మీ పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, ఓటీపీ లేదా వెట్ బ్యాంకింగ్ వివరాలు నమోదు చేయగానే నిమిషాల్లో మీ ఖాతా ఖాళీ అవుతుంది.

**అసలైన నోటీసు ఎలా గుర్తించాలి?**

ఏదైనా ఐటీ నోటీసు లేదా రీఫండ్ సమాచారం వస్తే ఎస్ఎంఎస్‌లో వచ్చిన లింకుపై ఎప్పుడూ క్లిక్ చేయవద్దు. దానికి బదులు మీ బ్రౌజర్‌లో నేరుగా ఆదాయపు పన్ను అధికారిక పోర్టల్ లోకి వెళ్లండి. మీ పాన్ కార్డ్, పాస్‌వర్డ్ ఉపయోగించి ఇ-ఫైలింగ్ అకౌంట్లోకి లాగిన్ అవ్వడి. ఆ తర్వాత డాష్ బోర్డులో పెండింగ్ యాక్షన్స్ లేదా ఇ-ప్రొసీడింగ్స్ ట్యాబ్ పై క్లిక్ చేయాలి. నిజంగా ఐటీ శాఖ ఏదైనా బకాయి కోసం నోటీసు పంపితే అది కచ్చితంగా ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది.ఆదాయపు పన్ను శాఖ ఎప్పుడూ వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ లింక్స్ ద్వారా పిన్ లేదా ఓటీపీలను అడగదని ట్యాక్స్ పేయర్లు గుర్తుంచుకోవాలి. మీకు ఇలాంటి నకిలీ సందేశాలు వస్తే వాటిని పట్టించుకోవద్దు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలి. వాట్సాప్, ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ ద్వారా వచ్చే సందేశాల్లోని లింకులను ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేసి సున్నితమైన వివరాలు అందించవద్దు.

# ఎగుమతుల జోరు




మన దేశ వస్తు ఎగుమతులు జూలైలో జోరుగా పెరిగాయి. 19.63 శాతం వృద్ధితో 4,424 కోట్ల డాలర్ల (సుమారు రూ.4.22 లక్షల కోట్లు)కు చేరుకున్నాయి. 2022 జూన్ తర్వాత ఇదే అత్యధిక వృద్ధి. అధిక దిగుమతుల కారణంగా జూలైలో వాణిజ్య లోటు ఆరు నెలల గరిష్ఠ స్థాయి 3,198 కోట్ల డాలర్ల (రూ.3.05 లక్షల కోట్లు)కు చేరుకుంది. వార్షిక ప్రాతిపదికన దిగుమతులు జూలైలో దాదాపు 17.52 శాతం పెరిగి 7,622 కోట్ల డాలర్ల (సుమారు రూ.7.27 లక్షల కోట్లు)కు చేరుకున్నాయి. ముడిచమురు దిగుమతుల్లో పెరుగుదల ఇందుకు ప్రధాన కారణం. క్రూడాయిల్ దిగుమతులు 17.64న పెరిగి 1,831 కోట్ల డాలర్లకు చేరినట్టు గురువారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ద్వారా వెల్లడైంది. మొత్తం దిగుమతుల్లో ముడిచమురు దిగుమతుల వాటాయే దాదాపు 24 శాతంగా ఉంది.

**పశ్చిమాసియాకు పెరిగిన ఎగుమతులు**

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితులు ఉన్నప్పటికీ జూలైలో పశ్చిమాసియా దేశాలకు భారత్ ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 8.62 శాతం పెరిగి 570 కోట్ల డాలర్లకు చేరుకున్నాయని వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. గత ఏడాది ఇదే నెలలో ఈ దేశాలకు ఎగుమతులు 520 కోట్ల డాలర్లుగా ఉన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణ నేపథ్యంలో ఈ ప్రాంతానికి మొదటిసారిగా మార్చిలో ఎగుమతులు తగ్గాయి. అయితే ఏప్రిల్, మే, జూన్‌లో మళ్లీ మెరుగుపడ్డాయి. ఈ ప్రాంతంతో వాణిజ్యం పూర్వ స్థాయిలకు చేరుకుందని అగర్వాల్ తెలిపారు. యూఏఈకి మన దేశ ఎగుమతులు 10.15 శాతం పెరిగి 330 కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. సౌదీ అరేబియాకు మాత్రం వార్షిక ప్రాతిపదికన 2.73 శాతం తగ్గి 76.37 కోట్ల డాలర్లకు చేరాయి. జూలైలో ఈ రెండు దేశాల నుంచీ దిగుమతులు తగ్గాయి. అయితే ఒమన్ నుంచి మాత్రం దిగుమతులు రెండింతలకు పైగా పెరిగి 157 కోట్ల డాలర్లకు చేరాయి.

బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ సుంకం పెంపు ప్రభావంబంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ సుం కాన్ని పెంచడంతో జూలైలో ఈ రెండు విలువైన లోహాల దిగుమతులపై ప్రభావం కనిపించింది. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. జూలైలో బంగారం దిగుమతులు కేవలం 4.77 శాతం పెరిగి 416 కోట్ల డాలర్లకు చేరుకోగా.. వెండి దిగుమతులు ఏకంగా 66.1 శాతం తగ్గి 17.16 కోట్ల డాలర్లకు చేరుకున్నాయి.

# సూచీల మిశ్రమ ముగింపు




భగ్గుమంటున్న ముడిచమురు ధరలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ 113.61 పాయింట్ల పెరుగుదలతో 78,079.96 వద్దకు చేరగా.. నిఫ్టీ 40.10 పాయింట్లు కోల్పోయి 24,395.85 వద్దకు జారుకుంది. నిఫ్టీ నష్టపోవడం వరుసగా ఇది మూడో రోజు. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 19 లాభపడగా.. ఇండిగో షేరు అత్యధికంగా 2.86 శాతం పెరిగింది. ఐసీఐసీఐ బ్యాంక్, టైటన్ షేర్లు మాత్రం ఒక శాతానికి పైగా నష్టపోయాయి. కాగా, బీఎసఈలోని మిడ్‌క్యాప్ సెలెక్ట్, స్మాల్‌క్యాప్ సెలెక్ట్ సూచీలు 0.53 శాతం వరకు పెరిగాయి.టాటా షేర్లలోనూ మిశ్రమ ట్రెండే..

టాటా సన్స్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో బుధవారం నష్టాల్లో సాగిన గ్రూప్ షేర్లు.. గురువారం మాత్రం మిశ్రమంగా ముగిశాయి. టాటా టెక్నాలజీస్ 3.26 శాతం, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ 2.74 శాతం ఎగబాకగా.. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్, టాటా ఎలెక్సీ, టాటా కమ్యూనికేషన్స్, ట్రెంట్ స్టాక్స్ ఒక శాతానికి పైగా పెరిగాయి. టీసీఎస్ 0.99 శాతం లాభపడింది. టైటన్ 1.08 శాతం నష్టపోగా.. టాటా స్టీల్, టాటా కెమికల్స్ కూడా స్వల్పంగా తగ్గాయి.వెండి రూ.6,000 డౌన్

వరుసగా ఏడు రోజుల పాటు పెరుగుతూ వచ్చిన బంగారం ధర కాస్త దిగొచ్చింది. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాముల ధర రూ.2,800 తగ్గుదలతో రూ.1.57 లక్షలకు పరిమితమైంది. కిలో వెండి ఏకంగా రూ.6,000 తగ్గి రూ.2.40 లక్షలకు జారుకుంది.ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.3,000 ఐపీఓముత్తూట్ గ్రూప్‌నకు చెందిన ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్.. తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా రూ.3,000 కోట్లు సమీకరించేందుకు సిద్ధమైంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు(డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది.మిల్కీ మిస్ట్ ఐపీఓకు 56 రెట్ల బిడ్లు

డెయిరీ ఉత్పత్తుల కంపెనీ మిల్కీ మిస్ట్ రూ.1,553 కోట్ల ఐపీఓకు భారీ స్పందన లభించింది. గురువారంతో ముగిసిన ఈ ఇష్యూకు ఏకంగా 56.12 రెట్ల బిడ్లు లభించాయి. ఈనెల 18న కంపెనీ తన షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో నమోదు చేసే అవకాశం ఉంది.

# టాటా సన్స్ కొత్త చైర్మన్ ఎంపిక ప్రక్రియ షురూ




**ముంబై:** టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ కొత్త చైర్మన్ ఎంపిక ప్రక్రియను టాటా ట్రస్టులు గురువారం ప్రారంభించాయి. ఎందుకంటే, టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ వీడ్కోలు పలికారు. 2027 ఫిబ్రవరి 20తో ముగియనున్న ప్రస్తుత పదవీకాలం తర్వాత పునర్నియామకాన్ని కోరుకోవట్లేదని ఆయన బుధవారం ప్రకటించారు. "చంద్రశేఖరన్ నిర్ణయాన్ని సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ (ఎస్‌డీటీటీ) గౌరవిస్తుంది. గడిచిన దశాబ్దకాలంలో టాటా సన్స్‌తోపాటు టాటా గ్రూప్‌నకు ఆయన అందించిన సేవలకు, నాయకత్వానికి మా ప్రగాఢ ప్రశంసలను తెలియజేస్తున్నాం" అని టాటా ట్రస్టులు తమ ప్రకటనలో పేర్కొన్నాయి. ముఖ్యంగా గ్రూప్ అత్యంత కీలక మార్పు, వృద్ధి, పరివర్తనం చెందుతున్న సమయంలో చంద్రశేఖరన్ అందించిన సహకారానికి ట్రస్టులు కృతజ్ఞతలు తెలిపాయి. టీసీఎస్, టాటా మోటార్స్, ఎయిర్ఇండియా సహా టాటా గ్రూప్‌లోని 30 కీలక కంపెనీల ప్రమోటరే టాటా సన్స్. ఈ సంస్థలో టాటా ట్రస్టులు మొత్తం 66 శాతం వాటా కలిగి ఉన్నాయి

**కమిటీ ఏర్పాటు**

టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (ఏఓఏ) ప్రకారంగా కొత్త చైర్మన్ నియామకం కోసం వీలైనంత త్వరగా ఎంపిక కమిటీని ఏర్పాటు చేయాలని సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు చెందిన ట్రస్టీలు తీర్మానించినట్లు టాటా ట్రస్ట్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. రతన్ టాటా మరణాంతరం 2024లో టాటా ట్రస్టుల చైర్మన్‌గా నోయల్ టాటా బాధ్యతలు చేపట్టారు. సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు సైతం ఆయనే నాయకత్వం వహిస్తున్నారు. "టాటా సన్స్, టాటా గ్రూప్ విలువలు, దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా టాటా సన్స్‌లో నాయకత్వ పరివర్తనం సాఫీగా, సకాలంలో, పద్ధతి ప్రకారంగా జరిగేందుకు మేము పూర్తి మద్దతిస్తాం"అని టాటాట్రస్ట్‌లు పేర్కొన్నాయి.

**రేసులో టీవీ నరేంద్రన్.**

టాటా సన్స్ కొత్త చైర్మన్ ఎంపిక ప్రక్రియలో భాగంగా టాటా స్టీల్ మేనేజింగ్ డైరెక్టర్ టీవీ నరేంద్రన్ పేరు తప్పక చర్చకు రావచ్చని వినిపిస్తోంది. 1988లో టాటా స్టీల్‌లో చేరిన నరేంద్రన్ గత 38 ఏళ్లుగా కంపెనీకి సేవలందిస్తున్నారు. 2013లో కంపెనీ ఎండీగా పగ్గాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ కంపెనీకి చంద్రశేఖరన్ చైర్మన్‌గా, నోయల్ టాటా వైస్ చైర్మన్‌గా ఉన్నారు.

**నోయల్‌కు నో చాన్స్**

టాటా సన్స్ కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకానికి ప్రస్తుతానికైతే అవకాశాల్లేవు. ఎందుకంటే, టాటా సన్స్ తన ఆర్టికల్ ఆఫ్ అసోసియేషన్(ఏఓఏ)ను 2022లో సవరించింది. దాని ప్రకారం.. టాటా ట్రస్ట్‌లకు చైర్మన్‌గా ఉన్న వ్యక్తి అదే సమయంలో టాటా సన్స్‌కు సైతం చైర్మన్‌గా ఉండటానికి వీల్లేదు. గతంలో రతన్ టాటా మాత్రమే టాటా ట్రస్ట్‌లతో పాటు టాటా సన్స్‌కు చైర్మన్‌గా వ్యవహరించారు. గ్రూప్ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడన్న ఆరోపణలతో 2016లో సైరస్ మిస్త్రీని టాటా సన్స్ చైర్మన్ పదవి నుంచి అర్థంతరంగా తప్పించిన రతన్ టాటా.. ట్రస్ట్‌లతోపాటు టాటా సన్స్‌కు సైతం తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించాల్సి వచ్చింది. 2017 జనవరిలో టాటా సన్స్ పగ్గాలను చంద్రశేఖరన్ చేతుల్లో పెట్టారు.

## హైదరాబాద్‌లో క్లౌడ్‌యాంగిల్స్ జీఈసీ



**హైదరాబాద్:** అమెరికాకు చెందిన ప్రముఖ డీప్‌టెక్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ సంస్థ క్లౌడ్‌యాంగిల్స్.. హైదరాబాద్‌లో తమ గ్లోబల్ ఇంజనీరింగ్ సెంటర్(జీఈసీ)ను ప్రారంభించినట్లు ప్రకటించింది. అంతర్జాతీయ మార్కెట్లకు అవసరమైన అత్యా??ధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని.. వచ్చే రెండేళ్లలో దాదాపు 1,000 మంది ఇంజనీర్లకు పెంచుతూ సామర్థ్యాన్ని మరింత విస్తరించనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ కేంద్రం ద్వారా డిజిటల్ టెక్నాలజీ, అప్లికేషన్ డెవలప్‌మెంట్, ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, ఏఐ, ఆటోమేషన్, అందించనుంది.



# బిగ్ బ్రేకింగ్ క్రికెట్ బుర్రకు బీసీసీఐలో కీలక పదవి



తాత్కాలిక కోచ్‌గా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధ్యక్షుడిగా విజయంతమైన వీవీఎస్ లక్ష్మణ్‌కు మరో కీలక పదవి దక్కనుంది. గౌతం గంభీర్ తర్వాత భారత పురుషుల జట్టు హెడ్ కోచ్ అయ్యేందుకు అన్ని అర్హతలున్న లక్ష్మణ్ బీసీసీఐలో పాగా వేయనున్నాడు. యువ క్రికెటర్లను తీర్చిదిద్దడంలో ఆరితేరిన భారత మాజీ ఆటగాడు బీసీసీఐ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా నియమితులయ్యే అవకాశముంది. త్వరలోనే బీసీసీఐ పలు పోస్టుల్లో భారీగా మార్పులు చేయనుంది. ఈ క్రమంలోనే.. సెప్టెంబర్‌లో లక్ష్మణ్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ బాధ్యతలు అప్పగించాలని భారత బోర్డు భావిస్తోందని సమాచారం. భారత పురుషుల జట్టు ప్రధాన కోచ్ పదవిపై అనాసక్తిగా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు బీసీసీఐ కీలక పదవి కట్టబెట్టనుంది. తనదైన క్రికెట్ బుర్రతో యువకుల్లో నైపుణ్యాలు పెంపొదిస్తున్న లక్ష్మణ్‌ను.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా నియమించాలని బీసీసీఐ యోచిస్తోంది. ఈ సెప్టెంబర్‌తో చీఫ్ సెలెక్టర్‌గా అజిత్ అగార్కర్ కాలపరిమితి ముగియనుంది.

అలానే కోచ్ పనితీరు కూడా సంతృప్తికరంగా లేదు. ఈ పరిస్థితుల్లో టాలెంట్ హంట్, కుర్రాళ్లకు శిక్షణలో, సీఈఓ హెడ్‌గా అనుభవమున్న లక్ష్మణ్‌ను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ప్రకటించాలని బీసీసీఐ అనుకుంటోంది. ఒకవేళ ఈ బాధ్యతలు గనుక చేపడితే.. సీనియర్ జట్టు, సెలెక్టర్లు, కోచ్‌లు, సీఓఈ మధ్య సమన్వయకర్తగా మన తెలుగోడు వ్యవహరించనున్నాడు. సెప్టెంబర్‌లోనే ఎందుకంటే.. ఈ సెప్టెంబర్‌లో భారత క్రికెట్ నియంత్రణ మండలి పలు హోదాల్లో కీలక మార్పులు చేయనుంది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియనుండడంతో పాటు వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కోసం స్క్వాడ్ ఎంపికపై కసరత్తు జరగాల్సిన సమయం వచ్చేసింది. దాంతో, ఒకవేళ ప్రపంచకప్ వరకూ అగార్కర్‌ను పొడిగిస్తే.. ఆటగాళ్ల ఎంపికలో వీవీఎస్ లక్ష్మణ్ సాయం తీసుకోవాలనుకుంటోంది బీసీసీఐ. గంభీర్ నేతృత్వంలో ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో టీ20 సిరీస్ లో వైట్‌వాష్ అయిన జట్టుతోనే.. జింబాబ్వేనే క్లీన్‌స్వీప్ చేయించాడు లక్ష్మణ్. అందుకని.. అతడికి డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా బాధ్యతలు అప్పగిస్తే.. వరల్డ్‌కప్ స్క్వాడ్ ఎంపిక సవ్యంగా, ప్రతిభే కొలమానంగా జరుగనుందని బీసీసీఐ భావిస్తోంది.

# కామెంటేటర్‌గా రహానే భారత్ శ్రీలంక సిరీస్‌తో అరంగేట్రం



అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అజింక్యా రహానే కొత్త అవకాశాలతో బిజీ అవుతున్నాడు. ఇప్పటికే యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు సిద్ధమైన రహానే.. త్వరలోనే కామెంటేటర్ గానూ అవతారం ఎత్తనున్నాడు. ఇన్నాళ్లు మైదానంలో తన మార్క్ ఆటతో అలరించిన అతడు.. ఇకపై మాటల హోరుతో అభిమానులతో టచ్‌లో ఉండనున్నాడు. భారత్, శ్రీలంక టెస్టు సిరీస్‌తోనే ఈ మాజీ కెప్టెన్ కొత్త ఇన్నింగ్స్ మొదలవ్వనుంది. రిటైర్మెంట్ అనంతరం శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు అజింక్యా రహానే. భారత జట్టును వీడినప్పటికీ క్రికెట్‌తోనే కొనసాగాలని భావించిన అతడు.. కామెంటేటర్‌గా రాణించాలని ఆశిస్తున్నాడు. అది కూడా భారత్, శ్రీలంక టెస్టు సిరీస్‌తోనే కామెంటరీ బాక్స్‌లో రహానే సందడి చేయనున్నాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ కామెంటరీ ప్యానెల్‌లో చోటు దక్కించుకున్న మాజీ కెప్టెన్.. టీమిండియా ఆరొందల టెస్టు మ్యాచ్‌లో వ్యాఖ్యాతగా అరంగేట్రం చేయనున్నాడు. రహానే మ్యాజిక్ ఆగిపోలేదు. కొత్త ఇంటిని వెతుక్కుంది. ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్ లోకి స్వాగతం జింక్స్' అని రహానేకు తమ కామెంటరీ బోర్డులోకి ఆహ్వానించింది సోనీ స్పోర్ట్స్. తన సుదీర్ఘ కెరీర్‌లో రహానే టీమిండియా తరపున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడాడు. భారత జట్టుకు సారథిగా, వైస్ కెప్టెన్‌గా.. మిడిలార్డర్ బ్యాటర్‌గా విశేష సేవలందించిన అతడికి బీసీసీఐ 'ఫిక్స్‌డ్ పింఛన్' ఇవ్వనున్న విషయం తెలిసిందే. ఇకనుంచి నెలనెలా రూ.70 వేలు పింఛను రూపంలో రహానే అందుకోనున్నాడని బీసీసీఐ ధ్రువీకరించింది.

### ఆష్లే గార్డనర్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా మద్దతు వైస్ కెప్టెన్‌గా కొనసాగింపు




ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ ఆష్లే గార్డనర్ తన సహచర క్రీడాకారిణి జార్జియా వోల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని తన భార్య మోనికా రైట్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ అనైతిక బంధం తాము విడిపోవడానికి దారితీసిందని రైట్ పేర్కొంది. నాయకత్వ హోదాలో ఉన్న ఆటగాళ్లపై బోర్డు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, ఈ అంశంపై క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ టాడ్ గ్రీన్ బర్గ్ స్పందిస్తూ.. గార్డనర్ వైస్ కెప్టెన్సీ స్థానంపై బోర్డు సమావేశంలో చర్చించామని, ఆ పదవిలో ఆమె కొనసాగేందుకే మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆటగాళ్ల మధ్య సంబంధాలు జట్టు ఎంపికల్లో లేదా వాతావరణంలో ఎలాంటి ప్రభావం చూపకూడదనే ఉద్దేశంతో 'రెస్పెక్ట్ ఎట్ వర్క్' పాలసీలో సీఏ కొన్ని కీలక మార్పులు చేసింది. వైస్ కెప్టెన్ అయినప్పటికీ తుది జట్టు ఎంపికలో గార్డనర్‌కు ఎలాంటి ఓటింగ్ లేదా నిర్ణయాధికారం ఉండదు.
చేసింది.

# ఇదే నా చివరి ప్రపంచకప్ కావొచ్చు మన్‌ప్రీత్ సింగ్




భారత హాకీ స్టార్ మన్‌ప్రీత్ సింగ్ ప్రపంచకప్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇదే తనకు చివరి ప్రపంచకప్ కావచ్చని, అందుకే చివరిదనే దృక్పథంతో బరిలోకి దిగుతానని తెలిపాడు. ప్రపంచకప్ గెలవాలన్న తమ కలను సాకారం చేసుకునేందుకు జట్టు శాయశక్తులా కష్టపడుతుందని మన్‌ప్రీత్ పేర్కొన్నాడు. ఈసారి టైటిల్ సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశాడు. ఈ ప్రపంచ కప్ నాకెంతో ప్రత్యేకమైనది. ఇది నాకు నాలుగో ఎడిషన్. మేం ఒలింపిక్ పతకాలు గెలిచాం. కానీ, ప్రపంచ కప్‌లో మాత్రం మెడల్ అందుకోలేకపోయాం. ఇప్పుడున్న జట్టులో ప్రతి ఒక్కరి కల కూడా అదే. నావరకైతే ఇదే చివరి ప్రపంచ కప్ కావొచ్చు. అదే ఆలోచనతో బరిలోకి దిగుతా. ఇప్పటి వరకు మేం సాధించలేకపోయిన దానిని అందుకొనేందుకు ప్రయత్నిస్తాం. అదే సమయంలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. మేం పోషించాల్సిన పాత్రపై స్పష్టత ఉంది' అని మన్‌ప్రీత్ తెలిపాడు. జట్టులో ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభవం ఉంది. అందరూ అద్భుతమైన ప్రతిభ ఉన్న ప్లేయర్లే. మా సన్నద్ధత కూడా చాలా బాగుంది. ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంటామని బలంగా చెప్పగలను. ప్రతి శిక్షణా సమయంలోనూ మేం వందశాతం కష్టపడ్డాం. జట్టులోని ప్రతి ఒక్కరూ విజేతగా నిలవాలనే లక్ష్యంతోనే ఉన్నారు. ఫిట్‌నెస్‌పై మా కోచ్ ప్రధానంగా దృష్టి పెట్టారు. అలానే గోల్స్ కొట్టడం మీదనే కాకుండా.. డిఫెన్స్ పైనా వర్కౌట్ చేశాం. ప్రత్యర్థి పాకిస్థానా? ఇతర జట్టా అనేది ముఖ్యం కాదు. మా ప్రణాళిక ప్రకారం ఆడతాం. గెలిచి తీరుతాం' అని మన్‌ప్రీత్ సింగ్ వెల్లడించాడు. ప్రపంచ కప్ పూల్-డి లో వేల్స్, ఇంగ్లండ్, పాకిస్థాన్ తోపాటు భారత్ ఉంది.

తొలి మ్యాచ్ ఆగస్టు 15న సాయంత్రం 4.30 గంటలకు వేల్స్‌తో టీమిండియా తలపడనుంది. ఆగస్టు 17న ఇంగ్లండ్, ఆగస్టు 19న పాకిస్థాన్‌ను భారత్ ఢీకొట్టనుంది. నెదర్లాండ్స్ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. భారత్‌ను చివరిసారిగా 1975లో స్వర్ణం వరించింది. ఆ తర్వాత పతకం రాలేదు.

# ఆస్ట్రేలియాపై తంజిద్ రికార్డు శతకం తొలి టెస్టులో పట్టుబిగించిన బంగ్లాదేశ్



ఒకప్పుడు ఆస్ట్రేలియా పర్యటన అంటేనే భయపడే బంగ్లాదేశ్ఇప్పుడు బెబ్బులిలా రెచ్చిపోతోంది. తొలి టెస్టులో ఆసీస్‌ను 198కే ఆలౌట్ చేసిన బంగ్లా.. భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. కంగారూ పేసర్లను ధీటుగా ఎదుర్కొన్న ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్(101) శతకంతో చెలరేగి జట్టుకు భారీ స్కోరందించాడు. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో(84) సైతం క్రీజునంటుకోగా కమిన్స్ నేతృత్వంలోని పేస్ దళం నీరుగారిపోయింది. ఫలితంగా 150 పరుగులకు పైగా ఆధిక్యంతో మ్యాచ్‌పై పట్టుబిగించింది బంగ్లాదేశ్.

గతంలో రెండుసార్లు బంగ్లాదేశ్‌ను ఇన్నింగ్స్ తేడాతో ఓడించిన ఆస్ట్రేలియా ఈసారి తడబడుతోంది. 23 ఏళ్ల తర్వాత కంగారూల గడ్డపై టెస్టు ఆడుతున్న బంగ్లాదేశ్ ఆల్‌రౌండ్ షోతో డార్విన్ టెస్టులో పట్టుబిగించింది. తొలుత హసన్ మహమూద్(6-55) ఆరు వికెట్లతో ఆసీస్ నడ్డివిరవగా.. అనంతరం ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్(101) శతకంతో కదం తొక్కాడు. ఆస్ట్రేలియాపై టెస్టు సెంచరీ సాధించిన బంగ్లాదేశ్ తొలి ఆటగాడిగా చరిత్రకెక్కాడు తంజిద్. స్టార్క్, కమిన్స్, హేజిల్‌వుడ్.. వంటి దిగ్గజ పేసర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ కుర్రాడు.. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో(84)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరి జోరుతో కుదేలైన ఆసీస్ బౌలర్లు ఆఖర్లో పుంజుకున్నారు. టీ సెషన్ తర్వాత లిటన్ దాస్(0)ను స్టార్క్, ముష్ఫికర్ రహీం(36)ను కమిన్స్ పెవిలియన్ పంపారు. వెంటవెంటనే రెండు వికెట్లు పడినా.. మెహిదీ హసన్ మిరాజ్(32 నాటౌట్), హసన్ మహమూద్(13 నాటౌట్)లు పట్టుదలగా ఆడారు. దాంతో, రెండో రోజు స్టంప్స్ సమయానికి బంగ్లాదేశ్ 6 వికెట్ల నష్టానికి 351 పరుగులు చేసింది.

### టీమిండియా ఆరొందల టెస్టుకు వాన ముప్పు గాలే వాతావరణ నివేదిక ఇదే



సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టు చరిత్రాత్మక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఆరొందల టెస్టు ఆడబోతున్న టీమిండియా.. గాలే స్టేడియంలో శ్రీలంకను ఢీకొట్టనుంది. ఈ నేపథ్యంలో విజయంతో రికార్డు టెస్టును చిరస్మరణీయంగా మలచుకోవాలని శుభ్‌మన్ గిల్ సేన భావిస్తోంది. అయితే.. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. అదే జరిగితే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27)ర్యాంకింగ్స్‌లో ముందంజ వేయాలనుకుంటున్న భారత్‌కు నిరాశ తప్పదు. తొమ్మిదేళ్ల తర్వాత టెస్టు సిరీస్ కోసం శ్రీలంకకు వెళ్లింది భారత జట్టు. వామప్ మ్యాచ్‌లో అదిరే విజయంతో జోరుమీదున్న టీమిండియా అసలు పోరులోనూ దుమ్మురేపాలనుకుంటోంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో 600ల మ్యాచ్ ఆడుతున్న భారత్.. లంకను చిత్తు చేయాలనే పట్టుదలతో ఉంది. అయితే.. శుభ్‌మన్ గిల్ సేన ఉత్సాహంపై వరుణుడు నీళ్లు చల్లేలా ఉన్నాడు. ఇప్పటికే నెట్స్ ప్రాక్టీస్‌కు వాతావరణం అనుకూలించలేదు.

ఆగస్టు 15న గాలేలో తొలి మ్యాచ్‌కు దాదాపు ఐదు రోజులు వర్షం ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మ్యాచ్ రోజుల్లో వాతావరణం చల్లగా ఉండడం, చిన్నపాటి జల్లులు పడే అవకాశముంది. ఇక ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ నుంచి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండనున్నాయి. ఫలితంగా తేమ ప్రభావం అధికంగా ఉండనుంది. అక్యూవెదర్ వర్ష సూచన ప్రకారం.. 90 శాతం వర్షం, మంచు లేదంటే చల్లని గాలులతో నిండి ఉంటుంది. 5.6 మిల్లీమీటర్ల వర్షం పడేందుకు ఆస్కారముంది. అలానే.. 92 శాతం పొగమంచు కారణంగా 5 కిలోమీటర్ల వరకూ దారి మసకగా ఉండే అవకాశముంది. అలానే..

గంటకు 20 కిలోమీటర్ల వేగం నుంచి.. 43 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయని అంచనా. ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం.. కూడా వర్ష సూచన ఉన్నందున గాలే టెస్టుకు పలు మార్లు అంతరాయం ఏర్పడనుంది. దాంతో.. విరాట్ కోహ్లీ సారథ్యంలో 2017లో లంకను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. ఈసారి అదే ఫలితాన్ని రాబట్టే అవకాశాలు సన్నగిల్లే అవకాశముంది

# అకస్మాత్తుగా ఇంటికి పోలీసులు షాకైన అశ్విన్





టీమిండియా మాజీ క్రికెటర్, స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం క్రికెట్ విశ్లేషకుడిగా, యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్‌గా ఫుల్ బిజీగా ఉన్నాడు. తన యూట్యూబ్ ఛానల్ ద్వారా క్రికెట్‌కు సంబంధించిన విషయాలను, ఇతర అంశాలను విశ్లేషిస్తూ.. తన అభిప్రాయాలను వెల్లడిస్తుంటాడు. ఎప్పటిలాగే తన ఛానల్ కోసం వీడియో రికార్డ్ చేస్తున్న సమయంలో అశ్విన్ ఇంటికి పోలీసులు వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అశ్విన్ వెల్లడించాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. 'నేను వీడియో రికార్డ్ చేస్తుండగా మా ఇంటి సెక్యూరిటీ గార్డు వరుసగా మూడు, నాలుగు సార్లు ఫోన్ చేశాడు. అతడు సాధారణంగా అన్ని సార్లు కాల్ చేయడు. నేను వీడియో రికార్డింగ్ లో నిమగ్నమై ఆ కాల్స్ పట్టించుకోలేదు' అని తెలిపాడు. 'అదే సమయంలో నా భార్య కూడా ఫోన్ చేసింది. దీంతో ఏదో ముఖ్యమైన విషయం ఉండటంతోనే వారు కాల్ చేసినట్లు నాకు అనుమానం వచ్చింది. నా భార్యకు తిరిగి ఫోన్ చేయగా.. ఇంటికి పోలీసులు వచ్చారని తెలిపింది. దీంతో నేను ఒక్కసారిగా షాక్ గురయ్యాను. నేను వాళ్ల వద్దకు వెళ్లగా.. నా పాస్ పోర్ట్ ఇవ్వడానికి వచ్చారని అర్థమైంది. నేను వీసా కోసం పాస్ పోర్టును సమర్పించా.. అదే తిరిగి ఇచ్చేందుకు పోలీసులు వచ్చారు' అని అశ్విన్ వివరించాడు.

మీలాంటి సెలబ్రిటీలకు కూడా ఇలాంటి సాధారణ ఘటనలు జరుగుతాయా? అని ఓ నెటిజన్ ప్రశ్నించగా.. 'నేను ఒక సాధారణ వ్యక్తిలా జీవించాలనుకుంటాను. అందుకే సాధారణ జీవితాన్నే ఇష్టపడతాను' అని అశ్విన్ సమాధానం ఇచ్చాడు. అశ్విన్ 2024 డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

ఆ తర్వాత 2025లో ఐపీ ఎల్‌కు కూడా వీడ్కోలు పలికాడు. భారత్ తరపున అన్ని ఫార్మాట్లలో 287 మ్యాచ్‌ల్లో 765 వికెట్లు తీశాడు

### ఇది నీ దారి కాదు వికెట్ నుంచి పక్కకు జరుగు బంగ్లా బ్యాటర్‌ను హెచ్చరించిన స్టార్క్



స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ) కోపంతో ఊగిపోయాడు. సాధారణంగా ప్రశాంతంగా కనిపించే అతడు.. రెండో రోజు ఆటలో బంగ్లా బ్యాటర్ మెహిది హసన్ మిరాజ్‌ను కాస్త గట్టిగానే హెచ్చరించాడు. రన్ తీసే క్రమంలో మిరాజ్ బౌలర్ వెళ్లే మార్గంలో పరుగెత్తడంపై ఆగ్రహించిన స్టార్క్.. వికెట్ నుంచి పక్కకు జరుగు అని వేలు చూపించి మరీ వార్నింగ్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతోంది. డార్విన్ టెస్టులో బంగ్లాదేశ్ ఆటగాళ్ల దూకుడుతో ఆస్ట్రేలియా బౌలర్లు తేలిపోయారు. ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్(101), నజ్ముల్ హుస్సేన్ శాంటో (84)లు భారీ స్కోర్‌కు పునాది వేయగా.. ఆ తర్వాత మెహిది హసన్ మిరాజ్(13 నాటౌట్) క్రీజునంటుకున్నాడు. ఆఖరి సెషన్‌లో వికెట్ కాపాడుకున్న అతడు బంగ్లా ఆధిక్యం 153కు చేరడంలో కీలకమయ్యాడు. అయితే.. స్టార్క్ బౌలింగ్‌లో అతడు వికెట్ల మధ్య పరుగెత్తడంపై ఆసీస్ పేసర్ మండిపడ్డాడు. బౌలర్ తిరిగి వెళ్లే మార్గంలో మిరాజ్ పరుగెత్తడంపై ఆగ్రహించిన స్టార్క్ వేలు చూపించి మరీ హెచ్చరించాడు. స్టార్క్‌ను గమనించిన అంపైర్ కుమార ధర్మసేన.. అలా బౌలర్ దారిలో పరుగెత్తవద్దు అని మిరాజ్‌ను మందలించాడు. అందుకు.. మిరాజ్ 'లేదు లేదు.. అతడే అడ్డుగా ఉన్నాడు' అని తన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశాడు. కానీ, అసలే పిచ్చి కోపంగా ఉన్న స్టార్క్.. 'ఇది నీ స్థలం కాదు. నా దారి వికెట్ నుంచి పక్కకు జరుగు' అని మిరాజ్‌కు వార్నింగ్ ఇచ్చాడు. రెండో రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 351 పరుగులు చేసింది బంగ్లాదేశ్. చేతిలో మరో నాలుగు వికెట్లు ఉండడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యాన్ని 250 ప్లస్ వరకైనా పెంచుకోవాలనే ఆలోచనతో ఉంది శాంటో సేన.

### రేపు శ్రీలంకతో పోరుకు భారత్ రెడీ గిల్ కీలక వ్యాఖ్యలు

ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025-27 సీజన్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. నుంచి శ్రీలంకతో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మోకాలి గాయంతో ఈ సిరీస్‌కు దూరం కాగా, సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌తో కలిసి కొత్త బంతిని పంచుకునేందుకు ప్రసిద్ధ్ కృష్ణ, యువ పేసర్ గుర్నూర్ బ్రార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ ఎంపిక క్లిష్టమైన నిర్ణయమని గిల్ అంగీకరించాడు. గుర్నూర్ పాత బంతితో మంచి వేగంతో బౌన్స్ రాబట్టగలడని, అయితే వార్మప్ మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ ఆకట్టుకున్నాడని అతడు తెలిపాడు. బుమ్రా లేకపోవడం ఆ స్థానంలో యువ ఆటగాళ్లకు తమ సత్తా నిరూపించుకోవడానికి మంచి అవకాశమని గిల్ పేర్కొన్నాడు. ఇక స్పిన్ విభాగానికి వస్తే.. ఇద్దరు ఎడమచేతి వాటం స్పిన్నర్లు రవీంద్ర జడేజా, మానవ్ సుతార్‌లతో పాటు చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌లు బరిలోకి కనిపిస్తోంది.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



## పోతరాజు ఆహార్యంలో లెజండరీ నటుడు ఫస్ట్ లుక్‌తో శ్రీహరికి

## భైరవకాళి ఫ్లిక్స్ బ్యానర్ పుట్టినరోజు శుభాకాంక్షలు



నటుడిగా ఎన్నో విభిన్నమైన పాత్రలు, వైవిధ్యమైన సినిమాలు చేసి తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న లెజెండరీ నటుడు రియల్‌స్టార్ డా. శ్రీహరి. ఇప్పుడు ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ నటుడిగా కెరీర్‌ను ప్రారంభించిన మేఘాంశ్ శ్రీహరి హీరోగా భైరవకాళి బ్యానర్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటోంది. లెల్లా రోహిత్ దర్శకత్వంలో లెల్లా రాహుల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ సంస్కృతిలో బాగమైన పోతురాజు ఆహార్యంలో ఉన్న హీరో ఫస్ట్ లుక్‌నీ ఆగస్టు 15న (రేపు) శ్రీ హరి గారి పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం విడుదల చెసింది. ఈ లుక్‌లో తనయుడు మేఘాంశ్ శ్రీహరికి అండగా వెనుక పోతురాజు ఆహార్యంలో రియల్‌స్టార్ డా. శ్రీహరికి కూడా కనిపిస్తుండటంతో ఈ లుక్ మరింత పవర్‌ఫుల్‌గా మారింది.

ఇప్పటికే 50 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, శరవేగంగా ముస్తాబవుతోంది, త్వరలో చిత్ర బృందం ఇండియాస్ బిగ్గెస్ట్ టైటిల్ గ్లింప్స్ రివీలింగ్ ఈవెంట్ జరగబోతుందని ప్రకటించింది. ఈ ఈవెంట్ ద్వారా సినిమాలో హీరోకు సంబంధించిన ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నారు. మిగిలిన వివరాలు త్వరలో ప్రకటించబడతాయని చిత్ర బృందం తెలిపింది.

## ఏడేళ్ల తర్వాత డీపీ మార్చిన ప్రభాస్

## ఫౌజీ లుక్‌తో వైరల్



పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం ఆయన 'ఫౌజీ' చిత్ర షూటింగ్‌లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఎలాంటి విరామం లేకుండా అటు తరువాత 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో కూడా పాల్గొననున్నారు. అయితే తన సినిమాలతో పాటు కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడంలో, తోటి నటులకు మద్దతుగా నిలవడంలో ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. ఈ నేపథ్యంలోనే ఆయన సోషల్ మీడియా ఖాతాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ పిక్చర్ (డీపీ)ను మార్చారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఫౌజీ'కి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తన కొత్త డీపీగా సెట్ చేశారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో మేకర్స్ నుంచి త్వరలోనే మరిన్ని కీలక అప్‌డేట్లు రానున్నాయి. ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వస్తుందని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు

## లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డిగా వెంకటేష్

## అనిల్ రావిపుడి మూవీ నుంచి పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్





టాలీవుడ్ లో మోస్ట్ అవేటెడ్ కాంబినేషన్లలో ఒకటైన విక్టరీ వెంకటేష్ మరియు సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపుడి కలయికలో వస్తున్న తాజా చిత్రంపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా రిలీజ్ చేయగా, సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇది తెగ వైరల్ అవుతోంది.

ఈ పోస్టర్ ద్వారా సినిమాలోని హీరో పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను చిత్ర యూనిట్ పరిచయం చేసింది. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇండియన్ ఆర్మీకి చెందిన కౌంటర్-టెర్రరిజం మరియు హోస్టేజ్ నెగోషియేషన్ విభాగంలో స్పెషలైజేషన్ కలిగిన ఆర్మీ ఆఫీసర్‌గా ఈ పాత్ర అత్యంత కీలకంగా ఉండనుంది. విడుదలైన పోస్టర్‌లో విక్టరీ వెంకటేష్ పూర్తి ఆర్మీ కమోఫ్లాజ్ యూనిఫామ్, బ్లాక్ కంబాట్ బూట్స్, సన్‌గ్లాసెస్ ధరించి చాలా ఇంటెన్స్‌గా కనిపిస్తున్నారు. ఒక విలాసవంతమైన బ్లాక్ కలర్ మెర్సిడెస్-బెంజ్ జి-క్లాస్ (జి-వ్యాగన్) కారు బంపర్పై కాలు పెట్టి, ఎంతో గంభీరంగా నిలబడి ఉన్న భంగిమ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. వెనుకవైపు యుద్ధ వాతావరణాన్ని తలపించేలా మేఘావృతమైన ఆకాశం, ఎగురుతున్న మిలటరీ హెలికాప్టర్లు, మరియు కింద ఎగురుతున్న దుమ్ము, నిప్పు రవ్వల ఎఫెక్ట్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి.

'శ్రీమతి అర్చన సమర్పణలో' షైన్ స్క్రీన్స్ మరియు జెడ్ స్టూడియోస్ పతాకాలపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కాగా, ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. దేశభక్తి, హై-వోల్టేజ్ యాక్షన్ మరియు పూర్తి కమర్షియల్ హంగులతో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త సినిమా అనుభూతిని పంచడం ఖాయమని ఫస్ట్ లుక్ చూస్తే స్పష్టమవుతోంది.

## రవితేజ ఇరుముడి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో

## మల్లెపూల పల్లకి సాంగ్ లాంచ్




మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఇరుముడి . శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆగస్టు 16న హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదిక వేదికగా 'ఇరుముడి' ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ వేదికగానే రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'మల్లెపూల పల్లకి'పాటను విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

## సైబర్ మోసాలకు నేను బాధితుడినే అక్కినేని నాగార్జున



టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున సైబర్ నేరాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సురక్ష కా తిరంగా' అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ మోసాలు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో తెలియజేస్తూ తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన భయానక అనుభవాన్ని అందరితో పంచుకున్నారుఈ సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ.. కొద్ది సంవత్సరాల క్రితం ఓ సైబర్ కేటుగాడు బ్యాంకు అధికారిలా ఫోన్ చేసి తనను నమ్మించే ప్రయత్నం చేశాడని తెలిపారు. విదేశాలకు అక్రమంగా డ్రగ్స్ పార్సిల్ పంపారంటూ తన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారని, ఏకంగా 6 నుంచి 7 గంటల పాటు తనను 'డిజిటల్ అరెస్ట్' రూపంలో మానసిక వేదనకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఇక ఫోన్ హ్యాక్ అవుతుందనే భయం తనలో ఎప్పుడూ ఉంటుందని నాగార్జున స్పష్టం చేశారు. ఈ కారణంగానే తాను ఎంతో జాగ్రత్తగా ఉంటానని, ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తన మొబైల్ పాస్‌వర్డ్‌ను మార్చేస్తానని చెప్పారు. అంతేకాకుండా భద్రతా కారణాల రీత్యా తన ఫోన్‌లో ఎలాంటి వ్యక్తిగత ఫొటోలను కూడా సేవ్ చేసుకోనని వెల్లడించారు. మరోవైపు సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని నాగార్జున ప్రశంసించారు. విదేశాలకు సైతం వెళ్లి నేరస్థులను పట్టుకొస్తున్న పోలీసుల పనితీరు అద్భుతమని కొనియాడారు. అలాగే టాలీవుడ్‌లో పైరసీ భూతాన్ని తరిమికొట్టడంలో ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, వీసీ సజ్జనార్ అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. 1977లో తాను ఇంజనీరింగ్ అభ్యసించే నాటి నుంచే కంప్యూటర్లపై అవగాహన ఉందని, అప్పట్లోనే ప్రొఫెసర్లు మాల్‌వేర్, హ్యాకింగ్ ప్రమాదాల గురించి హెచ్చరించేవారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో కలిసి సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించి అందరిలోనూ అవగాహన కల్పించారు.

## మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి

### దేవకట్టా సమర్పణలో కొత్త రూరల్ చిత్రం జోజో




టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన రా అండ్ రస్టిక్ రూరల్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సమర్పణలో 'జోజో' (జీశీ జీశీ) అనే చిత్రం రాబోతుంది. "మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి" అనే క్యాప్షన్‌తో విడుదలైన ఈ సినిమా కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎలాంటి నిబంధనలను పట్టించుకోకుండా, కేవలం అన్‌ఫిల్టర్డ్ ఫన్ కోరుకునే యూత్ మరియు మాస్ ఆడియెన్స్ కోసం ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో కృష్ణ కమల్ , మాహి శ్రీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పూర్తి పల్లె టూరి వాతావరణం నేపథ్యంలో సాగే ఈ విభిన్న కథాకథనాలు, వారి మధ్య వచ్చే రొమాంటిక్ సన్నివేశాలు చిత్రానికి ప్రధాన హైలైట్ గా నిలవనున్నాయి. దేవా కట్టా దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా, రైటింగ్ పార్ట్‌నర్‌గా పని చేసిన లియో కిరణ్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'ప్రస్థానం', 'మయసభ', 'అప్పట్లో ఒకడుండేవాడు', 'నీది నాది ఒకే కథ' వంటి విలక్షణ చిత్రాలను అందించిన విజయ్ కృష్ణ లింగం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు గుళ్లపల్లి కుమార్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. పల్లెటూరి నేపథ్యంలో ఎలాంటి మొహమాటం లేని వినోదాన్ని పంచేందుకు ఈ రా అండ్ రస్టిక్ చిత్రం సర్వం సిద్ధం చేసుకుంటోంది.

## బాలీవుడ్ నటి రాణి ముఖర్జీకి అరుదైన గౌరవం

### ఆస్ట్రేలియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్

బాలీవుడ్ ప్రముఖ నటి, నేషనల్ అవార్డ్ విన్నర్ రాణి ముఖర్జీకి ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత లా ట్రోబ్ యూనివర్సిటీ (ఝ నుంచి 'గౌరవ డాక్టరేట్ ఆఫ్ లెటర్స్' లభించింది. దాదాపు మూడు దశాబ్దాల తన సినీ ప్రస్థానంలో ఆమె భారతీయ సినిమాకు అందించిన సేవలతో పాటు, మహిళలు, పిల్లలు, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అరుదైన గౌరవాన్ని అందజేసినట్లు యూనివర్సిటీ ప్రకటించిందిమెల్‌బోర్న్‌లో ఘనంగా జరుగుతున్న 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' ( వేడుకల్లో భాగంగా ఆగస్టు 14న ఈ డాక్టరేట్ ప్రదానోత్సవం అధికారికంగా జరిగింది.

ఈ సందర్భంగా రాణి ముఖర్జీ భావోద్వేగంతో స్పందిస్తూ.. తన జీవిత ప్రయాణంలో సినిమా నే తనకు అతిపెద్ద గురువని, బలమైన కథల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని తాను గట్టిగా నమ్ముతానని తెలిపారు. అంకితం చేస్తున్నట్లు ఆమె పేర్కొంది.

## విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీ రివ్యూ

## సూర్య కొత్త సినిమా ఎలా ఉందంటే

నిర్మాణంలో ఉండగానే పాజిటివ్ వైబ్ క్రియేట్ చేసిన సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. ఈ సినిమా కంపల్సరీ హిట్ అని జనం కూడా నమ్ముతూ వచ్చారు. సర్, లక్కీభాస్కర్ చిత్రాల తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడం, బ్లాక్‌బస్టర్ 'కరుప్పు' తర్వాత వస్తున్న సూర్య సినిమా కావడం.. నిర్మాణంలో ఏ మాత్రం రాజీపడని సితార వారి సినిమా కావడం.. సూర్య, మమితాబైజుల ఫ్రెష్ కాంబినేషన్, ప్రచార చిత్రాలు ఇవన్నీ సినిమాపై అంచనాలు పెంచాయి. ఎట్టకేలకు 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చింది. మరి అందరి అంచనాలనూ అందుకొని ఈ సినిమా విజయాన్ని అందుకున్నదా? లేదా? అనేది తెలుసుకోవాలంటే ముందు కథలోకి వెళ్లాలి.




**కథ**

విశ్వనాథ్ రామస్వామి ప్రముఖ పారిశ్రామికవేత్త. అంతేకాదు. గన్ షూటింగ్‌లో ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్. వయసు 42ఏండ్లు. ఇంకా పెళ్లి కాలేదు. దానికి బలమైన కారణమే ఉంటుంది. తల్లి(రాధిక శరత్‌కుమార్) పెళ్లి చేసుకోమని ఎంత బతిమాలినా విశ్వనాథ్ మాత్రం అంగీకరించడు. వంశం నిర్వంశం అవుతుందని తల్లి బాధ పడుతుంటే చూడలేని విశ్వనాథ్ ఒక నిర్ణయానికొస్తాడు. సరోగసీ ద్వారా తండ్రి కావాలని నిర్ణయించుకుంటాడు. దాని కోసం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక డాక్టర్‌ని కన్సల్ట్ అవుతాడు. ఆమె విశ్వనాథ్ బిడ్డను మోసే తల్లిని అక్కడే వెతికి పెడుతుంది. తొమ్మిది నెలల తర్వాత విశ్వనాథ్ శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లి బిడ్డను తెచ్చుకుంటాడు. సరోగసీ ద్వారా పుట్టిన ఆ బిడ్డను విశ్వనాథ్ ఫ్యామిలీ అక్కున చేర్చుకొని ప్రేమగా పెంచుతుంటారు. ఇంతలో ఆ బాబు ఉన్నట్టుండి అనారోగ్యానికి గురవుతాడు. డాక్టర్స్ పిల్లాడికి బోన్ మ్యారో ప్రాబ్లమ్ అని నిర్ధారిస్తారు. తల్లి బోన్ మ్యారో మాత్రమే పిల్లాడికి సరిపోతుందని డాక్టర్స్ చెప్పడంతో బాబు కన్నతల్లి కోసం మళ్లీ విశ్వనాథ్ శాన్ ఫ్రాన్సిస్కో వెళతాడు. అక్కడ డాక్టర్ సహాయంతో తల్లి అడ్రెస్ కనుక్కొని అక్కడికి వెళాడు. అప్పుడు కథలో కీలకమైన మ్యాడీ(మమితాబైజు) పాత్ర రివీల్ అవుతుంది. సరోగసీ విధానం ద్వారా బిడ్డకు జన్మనిచ్చిన తల్లి మ్యాడీ. తనో అనాథ. అంతేకాదు మెడిసన్ ఫైనల్ ఇయర్ చదువుతుంటుంది. ఫీజ్ కోసం తాను అద్దె గర్భానికి ఒప్పుకుంది. విశ్వనాథ్ అసలు విషయాన్ని మ్యాడీకి వివరించి, ఆమెను ఇండియా తెస్తాడు. ఆ తర్వాత కథ ఎలాంటి మలుపు తీసుకుంది? విశ్వనాథ్-మ్యాడీల మధ్య ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయి? అసలు విశ్వనాథ్ పెళ్లికి ఎందుకు దూరంగా ఉంటున్నాడు? చివరికి ఏం జరిగింది? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ

**విశ్లేషణ**

ఇదొక భావోద్వేగ ప్రయాణం. ఈ కథలోని పాత్రలు, వారి మధ్య నెలకొన్న సమస్య ఆడియన్స్‌కి ఓ కొత్త అనుభూతినిస్తుంది. అవసరాల కోసం అమ్మానాన్నలైన ఇద్దరు అపరిచితుల కథ ఇది. వారిమధ్య విడదీయరాని బంధంగా మారిన ఆ బిడ్డ. పసితనంలో ఏర్పడ్డ అభిప్రాయాలను వెనక్కి తీసుకోలేక సతమతమవుతూ కథానాయకుడు.. అనాథగా పెరిగి, అమ్మగా మారి, అనుకోకుండా ఏర్పడ్డ బంధాలను వదులుకోలేక ఉక్కిబిక్కిరి అవుతూ కథానాయిక. ఈ క్రమంలో ఎదురయ్యే పరిస్థితులు.. తద్వారా వచ్చే అనుభూతులు ప్రేక్షకుల్ని మరో లోకంలోకి తీసుకెళ్తాయి. రెండున్నర గంటల భావోద్వేగప్రయాణం ఇది. సినిమా మొదలైన పదినిమిషాల్లోనే ఓ ఊహించని గమ్మత్తైన సమస్య కథలోకి ఎంట్రీ ఇస్తుంది. ఆ సమస్య కారణంగా కథలో వచ్చే మలుపులు ఆడియన్‌కి కట్టిపడేస్తాయి. ప్రేమకు వయసుతో నిమిత్తం లేదని, ఏ బంధాన్నయినా బతికించేది, గెలిపించేది స్త్రీ మాత్రమే అని, చాలా అందంగా చెప్పాడు దర్శకుడు వెంకీ అట్లూరి. ఈ ఎమోషనల్ జర్నీలో యాక్షన్‌కి కూడా కొదవలేదు. సూర్య అభిమానులకు కావాల్సిన మసాలాను కూడా కథానుగుణంగానే మిళితం చేశాడాయన. మొత్తంగా సినిమా ఫస్టాఫ్ సూపర్. సెకండాఫ్ కూడా సూపర్.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111